R. No. M. 3152.

12 పేజీలు అర్ధణా

| |
|---|
| ప్రతిగ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిబిడ్డరు చదువు కోవాలె, ఆనాడు— |

# జమీన్ రైతు



లోకానికి అన్నం పెట్టేది నేను-

పండీలేక పులుసుల మాడి చచ్చేది నేను-

—రైతు.

| |
|---|
| సంవత్సర చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందిం చాలంటే ఇదే— |

సంపుటము 8 | శుక్రవారము 5—11—37. | సంచిక 45

# కోటి రూపాయలు వసూల్ జేసి

——(:o:)——

## 3 లక్షలు ముజరా యిస్తారట.

——:o:——

## అబ్బా! ఎంత అరుణోద్దెము?

వెంకటగిరి వరుమానం పూర్వం 11 లక్షలు

ఇప్పుడో—18 లక్షలు.

## ఏలా పెరిగిందయ్యా! యీ శిస్తు?

——(:o:)——

„కొత్త నీటివసతులు కల్పించారా?"

„అబ్బే! ఉన్న వే ఊడ్చుకపోతున్న వే?"

"భూములు హెచ్చు సారవంతమైనవా?"

„కలరారోగిమాదిరి నిస్సారంగాకుంటేగా?"

„రైతు దుస్థితేమైనా బాపారా"

„ఛీ! ఛీ!! లేనిదుస్థితి తెచ్చిపెట్టారయ్యా! చేతగాని దొరతనం జేసి."

„గ్రామగుడికట్లు ఏమైనా మార్చారా?"

„పిసరంతగూడ మార్చలేదు; మార్చను చేతగాదుగూడా"

„ప్రోనీ ఆధీనభూముల ఎల్లలేమైనా పెరిగినవా?"

ఎల్లలు నాలుపోగంతాగూడా పెరగలేదు.

### అయితే ఎట్లా పెరిగిందయ్యా యీశిస్తు?

పొలంగట్లు పెరగలేదు-భూమిసారం హెచ్చలేదు- పంటలు జాస్తిగాలేదు- ధరలు తల్కిందులుగా పెరగలేదు. "రైతు అనుమతిలేకుండా సర్వేజేశారు. విస్తీర్ణం పెరిగిందం టారు. ఇదివరకు తోటలప్రక్క పశువులుమేపుకొనే బీళ్లకుగూడా హెచ్చుతోటశిస్తులు కట్టారు. పుచితంగామేపుకొనే కంచెలమీద పుల్లరులువేసి పెంచారు. ఇట్లానే అబండంగా పెరిగినవి శిస్తులు. సర్వేజేయించినవారు సెటల్‌మెంటు చేయించివుంటే శిస్తు నిర్ధారణ తేలేది. సెటల్‌మెంటు చేయించియుంటే 11 లక్షలకుగూడ తగ్గేదేమో? ఇట్లానే అనేక విధాల పెంచి కోటిరూపాయలదాకా వసూలుజేశారు. రైతులు వీలున్నవట్టుకట్టారు. భూములమ్మి అమ్మికట్టారు; పుస్తెలూస తెగదీసికట్టారు. ఎంతకట్టినాయింకా 16 లక్షలు బాకీవుంది. ఇదంతా తోసివెయ్యండి బాబూ అని మొత్తుకుంటున్నారు రైతులంతా.

ఇప్పుడు ప్రత్యేకంగా 8 లక్షలు మాత్రం తోసివేస్తామన్నారు. అదీగూడ ఆర్థికస్థితిగ తులబట్టితో సివేస్తారట. అంటే రానిబాకీలన్నమాటేగదా? అందరికీ దామాషా ప్రకారం తోసివేస్తామంటే అదెన్నాళ్లకు పుదారంగావుండేది? లెక్కలు బైటపెట్టమనండి, ప్రతి సంవత్సరం యీవిధంగా ఎంత తోసివేస్తున్నారో తెలిసి తెలుస్తుంది.

దీనికి సమాధానం యివ్వేటట్లైతే ఎస్టేటుపరుంలో బాధ్యతగల వుద్యోగిచేతతో లెక్కలుచూపి సమాధానం చెప్పమనండి- లోకం తెలుసుకొంటుంది.

—సెక్రెటరి, జ॥ రై॥ సంఘం.

# నెల్లూరు ముచ్చట్లు

(విమర్శకుడు.)

### కనిగిరి యిన్‌స్పెక్టరుగారూ!

ఆకంచర్లవారిపల్లె గ్రామస్థు లాగామొత్తు కొంటున్నారే ఏమిటాగోల?

* * *

### కమీషనరు.

మునిసిపల్ కమీషనరుగారు హౌస్‌పేట నుండి నరకచతుర్థినాడు సింహపురి ప్రవేశించారు. వీరు పాలించివచ్చిన హౌస్‌పేటరోడ్లు బాగుండ లేదని ప్రభుత్వం నిన్నమొన్ననే విమర్శించింది. ఇక్కడరోడ్లనైనా బాగుచేసి మంచిపేరు పొందు తారని మాయాశయం.

మరొకమాట:— మా ఛేర్‌మెన్ గారికి ఎల క్షన్ ఆతురతలో నీతి అంటకుండగా వుంటుంది. అది మానవస్వభావంగూడ. కాబట్టి కమీషనరు గారు ఛేర్‌మెన్‌కు దూరకుండా స్వతంత్రంగా నడిపితే పబ్లికు అభినందిస్తుంది.

* * *

### కాలేజికమిటి.

వెంకటగిరిరాజాగారి కాలేజికమిటీ సెక్రెటరి షిప్పు పెద్దవివాదగ్రస్తంలో చిక్కుకున్నది. 28 సం॥లు అవిచ్ఛిన్నంగా సెక్రెటరిషిప్పును నిర్వహించిన మాడభూషిగారు దివంగతులుకాగానే ఆకిరీటం ప్రిన్సిపాల్‌ను తగిలించుకోమని రాజాసాహేబుల వారి హుకుం. పాపం! పట్టాభిషేకతొందరలో రూల్సు చదువుకోకుండా దివానుబహద్దరువారి మాటమీద పాదరుచేసిన ఫర్మానాగా ఉంటుం దని కమిటీవారనుకొని సెక్రెటరి ఎన్నికను 7-11-37 తేదికి వాయిదా వేసుకున్నట్టున్నది. అది యుద్ధప్రారంభమో? యుద్ధాంతమో? చూడాలె.

కాలేజిని వెంకటగిరికి మారుస్తారనీ, సి. ఆర్. రెడ్డిగారు వెంకటగిరి నగర్లుగూడ యిందునిమిత్తం ఆజమాయిషీ చేశాడనీ రూమరు. వైదిక, నియోగ కక్షు యీకమిటీకి పెద్దగండమని జ్యోతిష్యులంటు న్నారు. ఏంజేటుమూడుతుందో? లోకానికి.

* * *

### మునిసిపల్ మీటింగు

మొన్న 27 తేదీ మీటింగులో ఆంధ్రరాష్ట్రం కావాలనీ, దాని సంఘాన్ని సి. టి. అక్టు నుండి తొలగించాలనీ ప్రతిపాదించారట. ఎలెక్షన్ దినా లనమో! ఇంకా స్వేచ్ఛంగా, ముక్తంగా, మెత్తంగా ఉండటమే తీర్మానాలు. తర్వాత మని ర్ణయించి ఊరుకుంటారు.

* * *

### వెంకటగిరిగారూ!

పట్టాభిషేకానికి పిలిపించిన పత్రికా విలేఖ రులలో కొందర్ని బహూకరించి కొందర్ని బహూకరించలేదని వారిలోవారు వివాదాలాడు తున్నారే! ఏమిటీ పక్షపాతం?

### ప్రమాదోధీమతామపి

"ఈశ్వరాబ్ద కార్తీకమాస కృష్ణపక్ష
మున దృతీయను భృగు వార
మునను బగట
తనువు చాలించిపరమ పదంబునొందె
మాడభూషి నృసింహాండు మహిత
యశుడు"

సుబోధిని—

దు. సు. శర్మగారు.

స్వామీజీ! అక్టోబరు 23 తేదిశుక్రవారం కార్తిక కృష్ణ తృతీయ వచ్చిందన్న యీ పంచాంగం ముందుగా మా శాస్త్రిగారి శిష్యవర్గం కంటబడుంటే ఈపాటికి ఒక విమర్శనగ్రంథం తయారయ్యేదిగదా?

—ఒకగండం గడిచిందన్నమాట!

* * *

### గోపాలు రెడ్డిగారూ!

కనుపర్తిపాడు పంచాయతీవారు "వాహిని- ఆంధ్రపత్రిక- గృహలక్ష్మి- జమీన్‌రైతు" పత్రి కలు తెప్పించుకోవడానికి అనుమతి అడిగితే "ఆంధ్రపత్రిక- గృహలక్ష్మి"కి మాత్రం అనుమ తిచ్చి "వాహిని- జమీన్‌రైతు" యీ రెండు పత్రికలను కొట్టివేసినట్లు తమక్రింది ఉద్యోగి గణం. పంచాయతీలవారు యిష్టపడ్డపత్రికలు తెప్పించుకోవడానికి అధికారం ప్రసాదించడం అవసరంకదూ?

* * *

### నూలూరుపేట.

నూలూరుపేట యిన్నాళ్లమాదిరి నిద్రపోతున్న పట్టణానికిలేదు. 1500 మంది కాంగ్రెసు సభ్యులన్న చేర్చి తాలూకా కాంగ్రెసుసంఘాన్ని, తాలూకా జమీన్‌రైతుసంఘాన్ని స్థాపించి మేలుకొల్పు తున్నది ప్రజాసేవచేస్తాం రమ్మని. ఈ మహాస దనం శాశ్వతంగా ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థి స్తున్నాం.

—

# జమీందార్ల పుట్టుపూర్వోత్తరాలు

———(o)———

శిస్తు వసూలుజేసే రివిన్యూ అధికార్లేగాని సామంతరాజులుగూడ గారు

పూర్వము హైదరాబాదు రెసిడెంటుగానుండి, కృష్ణపతి ప్రిన్సియాలు ఖామశేర్చి విమయాభరి లోభంచేసి ఆ మూల్యమైన రిపోర్టును తయారు చేసిన గ్రాంటుగారి పాలిటికల్ సర్వే అనుగ్రంథమువల్లను, సర్ఫ్యూట్టు కమిటీవారి రికార్డులవల్లను మహమ్మదీయుల పరిపాలనలో రివిన్యూ విధానము ఎట్లుండినది తెలియుచున్నది.

> మహమ్మదీయ చక్రవర్తులెవరుగూడ యీ జమీందార్లను సామంతులుగ పరిగణించలేదు. మరియు వారికి భూములయందు హక్కుగలవారిగానెంచి స్వతంత్రులుగ చేయలేదు. జమీందార్లు మేనేజర్లుగానుండి రివిన్యూ వసూలుపరము అధికారం కలిగియుండిరి.

రిచ్చి జమీందారులకు అవసరమైనప్పుడెల్ల వారిఅనుచరులతో సహా హాజరగుచుండిన మహోదర్తి జవానులు మూడువరకుమువారుగా నుండిరి.

ఈస్టుఇండియా కంపెనీ పరిపాలనలోనికి ఈ ఉత్తర సర్కారులు వచ్చునాటికిజమీందారులెల్లరు నిజాంఆలీకి లోబడియుండిరి. కాని ఇతను అసమర్థుడుగను, బలహీనుడుగనుండిన కారణముచేత వీరు తిరుగబడి క్రమేణా వారి అధిక్యతను పెంపొందించుకొని అతనికి కప్పముగట్టు స్వతంత్ర జమీందారులైరి. వీరు తమఅధిక్యతను పెంపొందించుకొనుటలో ఔరంగజేబు 1707లో చనిపోయిన తర్వాత రాజ్యమునకుగాను ప్రారంభమైన యుద్ధములు ఎంతగానో సహాయకారులయ్యెను. ఇటువంటి అరాచకపరిస్థితులలో దక్కను ప్రతినిధిగా మొఘల్ చక్రవర్తి ఏర్పాటుచేసినవానిని గూర్చి తెలుపవలసి వచ్చెను. నైజాముల్ ముల్కు మొఘల్ చక్రవర్తి ఉత్తర్వులుల్లంఘించి తానే ప్రతినిధిగాదలచి జమీందారులనెల్ల తిరుగుబాటుచేసెను. నైజాముల్ ముల్కు దక్కను ప్రతినిధి అయిన తర్వాత దేశములో శాంతినెలకొల్పుట దుర్లభమయ్యెను. యితను 1749 లో చనిపోయెను. అప్పటినుండి దేశములో అరాజకము మరింత ప్రబలెను. ఇట్టిపరిస్థితులలో సర్కారులు ఫ్రెంచి వారి స్వాధీనములోనికి వచ్చెను. ఫ్రెంచివారు జమీందారులను వశపరచుకొనుటకు వారి అధిక్యతవంతను గనుపరచదొడగిరి. ఇట్టిసమయములోనే సలాబత్ జంగుకు మద్దతుగా ఫ్రెంచివారుండి జమీందారుల సందరిని వారిసైన్యములతో వివిధ ప్రాంతములకుపో నాజ్ఞాపింప వారుల్లంఘించుటయు, ఫ్రెంచివారు వారిని దండింపమొదలుపెట్టుటయు జరిగెను. తర్వాత త్వరలోనే సర్కారులు ఫ్రెంచివారినుండి తొలగి నైజాము ప్రభుత్వమువారి ఆధీనమయ్యెను. కాని యీప్రాంతములలో అరాచకమల్లె నిలిచియుండెను. ప్రభుత్వచిహ్నములేవియు కనుగొనుట దుర్లభముగనుండెను. న్యాయవిచారణ ఎట్లుండినది, రివిన్యూ పద్ధతి ఎట్లుండినది, యితరపరిపాలనా విషయములు గూడ కనుగొనుట దుర్లభముగానుండెను. ఇట్టి పరిస్థితులలో ఈస్టుఇండియా కంపెనీవారి పరిపాలనలోకి యీ సర్కారులొచ్చినప్పుడు జమీందారుల వృత్తాంతమునుగూర్చి సర్క్యూటుకమిటీ వారిట్లు తెలిపిరి.

ఈస్టిండియా సంఘమువారికి ఉత్తరసర్కారులు స్వాధీనమగునాటికి యీ ప్రాంతములలో జమీందారులు ముఖ్యముగా పడమటివైపునున్న కొండప్రదేశములలోను, సముద్రమునకును కొండలకును మధ్యగల సమతలమందునుండిరి. అరణ్యములచేత నావరింపబడిన కొండలయందుండి వీరు నైజాము ప్రభుత్వముమీద అప్పుడప్పుడు తిరుగబడుచు స్వాతంత్ర్యమును బడయుటకు ఎన్నిరకాల మార్గోపాయములు బన్నుచుండిరి. వీరికి ముఖ్య బంధువులగు వారు, యితరులు వీరి ఉద్యమములలో సహాయపడుచు, వారు సిపాయీలుగా పోరాడుచున్నందుకు భూములను ఉచితముగా అనుభవించుచుండిరి. యిట్టివిధముగ బలసంపన్నులగు యోధులచే పట్టుకొని వీరారు రాజులతోను నైజాముతోను పోరాడుచుండిన జమీందారులు మూడు తరగతులవారు గలరు.

(1) త్రిలింగ లేక తెలుగు సంతతివారగు వెలమవారు 1652 ప్రాంతమున కర్నాటక రాజ్యమునుండి మహమ్మదీయులచే తరుమబడి కృష్ణా ప్రాంతమున చేరిరి.

(2) ఒరియా ప్రాచీనరాజ్యముల సంతతికి చెందిన Rachewars అనువారు మహమ్మదీయుల ధాటి తాళజాలక గోదావరి ఉత్తరదిశన పర్వత ప్రాంతములలో చేరిరి.

(3) ఒరియా సామ్రాజ్యము మహమ్మదీయుల హస్తగతమైనమీదట వారి సంబంధీకులగు యుద్ధవీరులందరు వారిక్రిందనున్న ప్రదేశములకు స్వతంత్రులైరి. వీరు ముఖ్యముగా శ్రీకాకుళము లేక చికాకోల్ ఉత్తరప్రాంతములో నున్నారు.

కొండప్రాంతమునకు సముద్రమునకు మధ్యగల సమప్రదేశములో యిప్పుడుండు జమీందారులు పూర్వము ఒరిస్సా రాజ్యములక్రింద రివిన్యూ వసూలు చేయుచుండినట్టి ఏజెంట్లయొక్కయు యితర ఉద్యోగస్థులయొక్కయు సంతతివారే. వీరు ఔరంగజేబుచేతను అతని తరువాత వారిచేతను కొత్తగా లభ్యపడిన ప్రదేశములకు ఏజెంట్లుగా నియమింపబడి అధికారమును చెలాయించుచుండిరి.

జమీందారులయొక్క యుద్ధభటావళి మూడు తరగతులుగ నుండెను. సాధారణముగ జీతములు తీసికొని సర్కారు జమీందారులను కొలుచువారు ఒకరకము. రెండవరకమునకు చెందినవారు భూములను ఉచితముగ అనుభవించుచు జమీందారులను కొలుచుచుండిరి.

మూడవ సిపాయీలకు అగ్రగణ్యులుగనుండినవారు భూములు వారిక్రిందివారికి ఉచితముగ...

కొండ ప్రాంతములలో నుండిన జమీందారులు ఒరిస్సా రాజుచేత జిల్లాలలోని శాంతిని కాపాడుటకును, దొంగలగుంపుల, అడవిమృగములబారి నుండి ప్రజల రక్షించుటకును నియమింపబడిరి. కాని మహమ్మదీయులకు వీరినిఅణచుటకు శక్యముగాక పోయెను. కాబట్టి వారి కొండపరగణాలలోని భూముల మీద రాజభాగం వసూలు చేసికొనుటకును, పూర్వమువారు నిర్వర్తించుచుండిన అన్ని పనులు ప్రస్తుత ప్రభుత్వమునకు కూడ చేయుటకును, ప్రభుత్వమునకు పేష్కష్ చెల్లించు చుండునట్లును ఏర్పాటు గావించుకొనిరి. కావి మహమ్మదీయ చక్రవర్తులెవరుగూడ యీ జమీందార్లను సామంతులుగ పరిగణించలేదు మరియు వారిని భూముల యందు హక్కు గలవారిగానెంచి స్వతంత్రులుగ చేయలేదు. జమీందారులు కేవలము Offices of trust గా పరిగణింపబడెను. జమీందారులు మేనేజర్లు గానుండి రివిన్యూవసూలుపరము అధికారము కలిగియుండిరి. వారు ప్రొప్రైటరీహక్కులు కలిగియుండలేదు. వారు ప్రభుత్వమునకు చెల్లించుచుండిన ద్రవ్యము జమ్మాలేక రివిన్యూయేగాని వారు మహమ్మదీయ ఏలుబడిలోనున్న స్వతంత్ర జమీందారులని తెల్పు ట్రిబ్యూటు కాదు, ఫీయూర్టి కాదు. ఈజమీందారులమీద అధికారము చెలాయించుటకును, సాగుబడి లెఖలు, పంటమొత్తము తెలుపులెఖలు తయారుచేయించుటకు, అవిఅన్నియు ఫౌజుదారు లేక గవర్నరుకు పంపుటకును నేరేఉద్యోగస్థులుండిరి. ఫౌజుదారు జమాబందిచేసి సక్రమముగా ఎంతపంట పండినదో తెలిసికొనుచుండెను. జమీందారులు ప్రభుత్వమునకు కట్టవలసినద్రవ్యము దీనినిబట్టి మారుచుండుటకూడ కలదు.

## జమీందారుల విధులు

జమీందారుల నియోగించునప్పుడు వారికివ్వబడిన సనదు (ఉద్యోగపు ఉత్తర్వు)లో వారు, వారిక్రింద నుంచబడిన జిల్లాలో ప్రజల క్షేమమునకు పాటుపడవలసియున్నది. రైతుల న్యాయము దీర్చుచుండవలెను. రైతులకు వ్యవసాయమునకు కావలసిన ద్రవ్యమును అడ్వాన్సుగా యిచ్చుచుండవలెను. ప్రభుత్వమునకు రావలసిన శిస్తు వసూలుపరచవలెను. ఇట్టి కార్యములు నిర్వర్తించినందుకుగాను జమీందారులకు జిల్లాలో అచ్చటచ్చట కొన్నిభూములు శిస్తు మాఫీగా యివ్వబడినవి. వానికే సవరం భూములనిపేరు. దీనిమూలమున అతడు జిల్లాఅంతటు తిరిగి ఎచ్చట ఏమి జరుగుచున్నదో గమనించుట కవకాశముండునని తలంచబడినది. అతడు కొన్ని రుసుములనుకూడ తన స్వలాభమునకు వసూలు చేసికొనవచ్చును. వానిలో ముఖ్యమయినవి యిండ్లమీద క్విట్ రెంటు, పంటమైదానమీద రుసుము వీటి అన్నిటియొక్క విలువ అతను ప్రభుత్వమునకు వసూలు చేయు మొత్తములో 100 కి 10 వంతులకు మించకూడదు. (అతని భూములతోకూడ కలసి.)

## రివిన్యూఉద్యోగులెట్లు జమీందారులైరి

ఈజమీందారీ ఆఫీసు పూర్వము హిందూరాజుల కాలమునుండి యున్నదేకాని మహమ్మదీయులు సృష్టించినదిగాదు. మొదట చౌదరీ అని పిలువబడెను. మహమ్మదీయులు దానిని క్రోరీ అని పిలువదొడగిరి. ఎందుకనగా ఒకజిల్లాలోని భూములు కొన్నిభాగములుగ చేయబడెను. ప్రతిభాగము 2½ లక్ష రూపాయలు రాబడి యిచ్చునదిగాయుండెను. ఒక్కొక్కభాగముమీద అధికారము చెలాయించువానికి క్రోరీ అని పిలిచిరి. కాని మహమ్మదీయసామ్రాజ్యము చిట్టచివర దినములలో యీక్రోరీలు జమీందారులైరని జమీందారు అనుపదము వాడుటమువలననే వీరికి భూమియందు హక్కున్నదను అపోహకు కారణమయినది.

## కంపెనీ ఉద్యోగుల అపోహాలు

1769 సంవత్సరములో ఈస్టు ఇండియా కంపెనీవారికి ఉత్తర సర్కారుల పరిపాలన లభ్యమైనపుడు మదరాసు ఫోర్టుసెంటుజార్జి ప్రభుత్వము యీక్రింది విధముగ జమీందారులను గూర్చి వ్రాసిరి.

"జమీందార్లు భూముల తమ వశమందుంచుకొని వాటిని వంశ పారంపర్యంగా అనుభవిస్తూ ప్రభుత్వమునకు ట్రిబ్యూటు చెల్లించుచుందురు. మరియు ప్రాచీన ఫ్యూడల్ విధానము మాదిరి వీరును ప్రభుత్వమునకు సేవచేయవలసి యుండుటయే గాక చట్టప్రకారముగ అతీతులుగారు."

1771 సంవత్సరములో మచిలీపట్టణము ప్రధాన ఉద్యోగియును అతని సహాయబృందము యిట్లువ్రాసిరి. "జమీందారులకును ఫ్యూడల్ విధానమునకు ఏలాటి భేదములేదు. వారివశమందున్న రాష్ట్రము విలువ ననుసరించి ప్రభుత్వమునకు కొంతద్రవ్యము చెల్లించుటయేగాక సిబ్బందితో కూడ అవసరమైనప్పుడు హాజరు కావలసియున్నది."

ఇట్టిఅపోహాలు, సర్క్యూటు కమిటీవారు కృషిచేసి జమీందారుల నిజపరిస్థితి వెల్లడించినంత కాలము ఉండినవి. మహమ్మదీయుల పరిపాలన బలవంతముగ నున్నంతకాలము జమీందారులను చేతిక్రింద పెట్టుకొనియుండుటయేగాక వారు రివిన్యూ చెల్లించనప్పుడును, చెప్పినపని చేయనప్పుడును అతికఠినముగా దండించుచున్నట్లు చరిత్రవల్ల తెలియుచున్నది. సామాన్యముగా వంశపారంపర్యముగా భూములను జమీందారులు మేనేజి చేయుచుండుట కలదుకాని విధిగా వారే నిర్వహించుచుండవలెనని లేదు. మరియొకరికి చక్రవర్తి యిచ్చుచుండవచ్చును. జమీందారుల నడవడి సరిలేకపోయినను విధేయులుగ నుండకపోయినను తీసివేయబడుచుండిరి. గడచినశతాబ్దములో నైజాము ప్రభుత్వము అవిధేయులని ఎంతమందినో తీసివేసిరి. ఫ్రెంచివారు యీసర్కారుల స్వాధీనంలో నుంచుకొనినకాలములోకూడ జమీందారుల డిస్మిసుచేసిరి. కాని వారు వారిక్రిందనున్న జిల్లాలోని స్వంతభూములను (సవరం) అనుభవించుకొననిచ్చిరి.

చరిత్రనుబట్టి తేలు వాంశపేమన జమీందారులకు ఈస్టుయిండియాకంపెనీ పరిపాలనలో అంతకుముందులేని హక్కులివ్వబడి తర్వాత పర్మనెంటు విధానమువల్ల బలీయులైరని రూఢియగుచున్నది.


ఇది ఉత్తరసర్కారుల గాథ. ముందువ్యాసములో కర్నాటక జమీందారుల చరిత్ర తెలుపుదును.

———


## చేతిపనుల వరక్త రహస్య బోధిని

50 రూపాయలనుండి 500 రూపాయలవరకు

నెలకు సంపాదింపవచ్చును.


కూలివాడు

ఈ పుస్తకములో అనేక విధములైన సబ్బు దినుసులు, సెంట్లు, అత్తరు, వెంట్రుకలు పెరగడమునకు తైలములు, హేరాయిలులు, పప్పర్ మెంటు, వార్నిష్, వర్ణములు, లక్కకోపులు పన్నీరు, మర్బత్తు, ఎరేటెడ్ వాటర్సు, మైనపువత్తులు, కర్పూరం, అద్దము, మంచుగడ్డ సిరా దినుసులు, గిల్టు యిచ్చేవిధము, దాయ వేయు విధము, రంగులు జేవ్ లయిన్ కస్తూరి, ఖాజ సంచా, రొట్టి బిస్కెట్టు, కేకు, ఐస్ క్రీము బలపం, బూట్ పాలిష్, ఉదకుప్పలాం, ఓమంవాటర్ అగ్గిపుల్లలు, కాగితము, పెన్సిలు, పల్లుపొడి, లేహ్యము, తైలము, మాత్రలు బో ట్లోపట్టును, నైల జింకుబ్లాకులుచేయుట మొదలగు అనేకచేతిపనులు యంత్ర సంబంధము నిక్షేపించు సాధారణముగ సులభముగ అంతు ముఖ్యముగ లాభదాయ ప్రదముగ తయారు చేయ వెలుపడగల పత్రికలు, 400 ల 200 పేజీలు పెద్దపుస్తకము. వెల రు 1. పోస్టుఖర్చులు అ. 6. మహారాజ పుస్తకాల 12, అరుణాచల మొదలివీధి, 18 జి. టి. మదరాసు.

చేతిపనులు నేర్చుకొని స్వర్ణంచే


ధనికుడ్వయెను

# దర్శి తాలూకా

## చెర్వుల దుస్థితి.

దర్శితాలూకాలోని పెద్ద చెరువులలో పోద్దిటూరుపాటి చెరువుకూడ చేరుగుంది. పర్మేనెంటు (అనగా షుమారు 22 యేండ్ల క్రిందట) దీనిక్రింద సాగుచేయబడే మాగాణి విస్తీర్ణము యం 100 లు. అందుకుగాను రైతులు చెల్లించే శిస్తు సం॥ 1 కి రు 900-0-0 లు, సర్వేఅయిన తరువాత యీ చెరువుక్రింది మాగాణి విస్తీర్ణము యం 180 లకరకు హెచ్చింది. అందుకుగాను శిస్తుమూలకంగా జమీందారుకు వచ్చే డబ్బుకూడ రు 1200-0-0 వరకూ పెరిగింది. కాని యేంలాభం? సర్వే అయినా, సాగుచేయబడే మాగాణివిస్తీర్ణము హెచ్చినా, ఆదాయం యెక్కువైనా మాజమీందారులకు యీచెర్వును బాగుచేయింతామనే బుద్ధి పుట్టనేలేదు. అవిధంగా సర్వేలో నిర్ణయించబడ్డ హెచ్చు రేట్లప్రకారం శిస్తు వసూలుచేసుకుంటూ 16 సంవత్సరాలుగా మా ప్రభువులగు వెంకటగిరి మహారాజావారు తమ గుఱ్ఱపుపందెములను అవిచ్ఛిన్నంగా సాగించుకున్నారు. అప్పుడు (అనగా సర్వేఅయిన 16 సంవత్సరాలకు) షుమారు 8 సం॥ క్రిందట ఏ దేవుడి పుణ్యానో మావూరి చెరువు మరమ్మత్తు నిమిత్తము రు 2000 శాంక్షన్ చేశారు. కాని ఆడబ్బు సక్రమంగా మరమ్మతుఖర్చులకుగాను వినియోగింపబడలేదని చెప్పవలసివచ్చినందుకు చేమెంతో విచారిస్తున్నాం. యేమంటారు! అన్నిసంస్థానాల్లో యేవ్యాపారం అయితే నిరాఘాటంగా జరగడం సదాశవాచారం అయిపోయిందో యిక్కడకూడా అలాంటి లంచగొండి వ్యాపారం నిరర్థ్యంతరంగా, నిశ్చలంగా సాగింది. ఆచారధర్మాన్ననుసరించి సూపర్‌వైజరుకు 10% ఓవర్సీర్‌కు 5% ప్యూన్‌కు 1% శాంక్షన్ అయినమొత్తం డబ్బులోనుంచీ విభాగింపబడ్డాయి. 5% గాక ఓవర్‌సియర్ గారికి భత్యఖర్చుల క్రింద నెలకు 8 రూపాయల వంతున రాదాపు ఒక సంవత్సరమువరకు గిట్టింది. పై విభాగాలుపోను మిగిలినడబ్బులో దాదాపుసగం కంట్రాక్టరు లాభం క్రింద పైవాలచెర్కు మొత్తాన్ని మినహాయించుకున్నారు. కట్టకడపట చెరువు మరమ్మతుకుగాను అసలు శాంక్షన్ అయినమొత్తంలో యే అయిదోవంతు ఆరోవంతో మిగిలింది. ఈ స్వల్పధనంతో యింత పెద్దచెరువును బాగుచేయించడం యేలాగు? కాకపోతే నలుగురూ చూడ్డానికి యేదో నాలుగు తట్టలమట్టి కట్టమీద పోయించి అయిందంటే అయిందని పించారు. దానివల్ల యీచెరువుకుగానీ, రైతులకుగానీ, యేంలాభం కలుగుతుంది? సున్నాకు సున్నా హళ్లికిహళ్లీ, అదిసున్నా. యీసంవత్సరం వరకూ భోగలాలసులైన మా కుమార రాజావారు గిండీరేసులసందడిలో, రెండు క్షణముల గొడవలో, మాలిగి సంస్థానపు ప్రజలుగా మనలను పొత్తుగా మరచిపోయి నట్టుగానేవుంది. ఆయన ఒకవేళ మనలను మరచిపోయినా మనకు మాత్రం అనుహోమహోదు మరపురాదు. రెండు కంటారా? మొన్నదసరాలో జరిగిన మహారాజావారి పట్టాభిషేక సంధర్భంలో శుభసూచకంగా శిస్తురెమిషనులు యివ్వడమో, డిక్రీలతో పీకెయ్యడమో, ఒరవడి శిస్తుల మాఫు మాపడమో జరుగుతుందని గంపెడాశతో కనిపెట్టుకొని వున్న మాకాశేకటువులు మండేలాగు యేటా నవంబరు, డిసెంబరు నెలల్లో వసూలుచేయు కిస్తీని యీ సంవత్సరం సెప్టెంబరు 6 అక్టోబరు నెలలోనే నిర్బంధించి వసూలుచేసే ఏర్పాటు చేశారు. రయితుల జీవాలను లాగుకపోవడానికి కాలకింకరుల లాగా వుద్యోగులను పురికొల్పారు. యింకేస్తాం? విధి కర్మమా అనుకుంటూమా చెరువులోకే వచ్చిన నీళ్లు నెలరోజులయినా, నాల్గు నెలసటుకైనా నీరు చాలకపోయినా తప్పనిసరిగా గొల్లు 1 కి రు 4–0 లు తీరం ప్రకారం శిస్తుచెల్లిస్తూనే వున్నాం యీనాటివరకూ. ఇంత అబందరంగావున్న యీ చెరువుక్రింద మాగాణికి ఇంత హెచ్చు రేటు శిస్తును వసూలుచేస్తూవున్న జమీందారుల హృదయాలు పాషాణాలంటే తప్పేమున్నది?

—దర్శి రైతులు.

# వెల్లూరు తాలూకా

## మునిమేరు.

వెల్లూరుతాలూకా కల్లూరుగ్రామ చెరువుకు 2¼ మైలు దూరంలో మునిమేరు గలిసి యీ నీరు సముద్రముకు పోవుచూ యీ ఏరు వుండిన్నీ నిరుపయోగముగావున్నది. యీ మునిమేరు గవర్న మెంటువారు పులికొండ పాళీకట్టరు నిర్మించుటకు చాలా సంవత్సరములు పరిశోధన చేసినారు. ఆర్థిక పరిస్థితులవల్లనో ఏ కారణంవల్లనో ఆ ప్రయత్నం గవర్న మెంటువారు విరమించుకొనలేదు. పాదూరుమంచిదైనా కల్లూరు వెల్లూరు చెరువులకు నీరు ధారాళంగా రాగలదు. మల్లవరప్పాడు వద్దనుంచి వచ్చుటకు ఇవుకలేదు. మధ్య వుండుటయు, చెరువు మెరక, యేరుపల్లంగా ఉండుట యేర్పడివున్నది. యీ యేరు కాలువ నీరు కల్లూరు వెల్లూరు కాకాంకా వానపల్లి గవర్న మెంటు యిలాకా అల్లూరు గ్రామాదులకు మెట్టభూములు యం. 6000 న్నూ మాగిలి యం. 8500 అగుటయు మాగిలి సుభిక్షముగా పండుటయు యేర్పడగలదు. గవర్న మెంటువారు నూతనస్కీములు నిర్మించి బావులకు కొంత ఋణము న్నూ చేసివున్నారు. యిట్టిస్కీము గొప్పది. అయినా 100 కి రు 8 వడ్డి గిట్టగలదు. యిది 2 లక్షల రూపాయలతో అయ్యేపని అయి బీదజనులకు అన్నముకలుగునది అయివున్నది. యిందుకు రాజాగారు సమ్మతించక వారు యీ డెల్టాకు యింత వ్రయము చేసి సహాయం చేయుటకు పూనుకొనరు. రాజాగారితో గవర్నమెంటువారికి కరస్పాండెన్సు జరిపి వారివల్ల నీటితీర్వ రాబట్టుకొనుచూ యిక ముందు మెట్టభూములు మాగిలి సాగుఅగు విస్తీర్ణముకు గవర్న మెంటువారే రైతులవల్ల నీటితీర్వ వసూలు చేసుకొన్నయెడల గవర్న మెంటువారికి ఆదాయం వర్ధిల్లగలదు. యీ మునినీరు కృష్ణానదివలె జూన్, జూలై నెలలో ముందుగా రాగలదు. సకాలమునకు నీరు సప్లయి అగుచూ పైర్లు బాగా ఫలింపు కాగలవు. యిప్పుడు ఆయకట్టు కంటె సాగు అధనంఅయి చెరువులు వకదఫా నిండినా పండదంలేదు. సకాలమున వర్షములు కురియుడంలేదు. అకాలవర్షములకు చెరువునిండినా పిచ్చిపైర్లు పండుచూ చీడలుపట్టి ఫలింపు 1/4 అగుచూ శిస్తులకున్నూ రాక 8 సంవత్సరములకు వకదఫా తప్పనిసరిగా సుక్తిబంజర్లు ఏర్పడుచూ రాజాగారు సుక్తిబంజర్లు వజాయిక్యక రైతులను యిబ్బందిపరుచుచూ వున్నారు. సకాలంలో సాగుచేసి సత్తువపెట్టి ఫలింపుచేయుటకు నీరులేని కారణంవల్ల భూమినినమ్మి రైతు జీవించుటకు వీలులేకున్నది. ఫలింపు అయినా రాజాగారికొరకే దున్నుచున్నారు. కాంగ్రెసు మంత్రులు యిదివరకే కొద్దిపని అని తలంచక రెవిన్యూమంత్రిగారు జన్మభూమి అయిన కల్లూరు గ్రామమునకు కొన్నత్యక్తిలేని యీ డెల్టావసతి కలుగకేని సర్వజనా సుఖనోధవంతు అనునది సార్థకపరచి మా మొరను మీ దయవలన సౌఖ్యముచే కూర్ప పూనుకొనెదరని కోరుచున్నాము.

మైలవరపు లక్ష్మీనారాయణ,
గ్రామసంఘం సెక్రటరి.

# కృష్ణజిల్లా రైతుసంఘ సమావేశము.

కృష్ణజిల్లా రైతుసంఘ యాజమాన్యంక్రింద 27-10-37 తేదీ సాయంకాలము 2 గంటలకు బెజవాడ మ్యునిసిపల్ ఆవరణలో శ్రీయుత కల్లూరి సుబ్బరావు యం. యల్. యె. గారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో యీదిగువ తీర్మానములు యేకగ్రీవముగా అంగీకరింపబడినవి.

సభకు శ్రీయుతులు కె. కోటిరెడ్డి యం. యల్. ఏ. మొసలికంటి తిరుమలరావు యం. యల్. యె. (ఢిల్లీ) కాట్రగడ్డ వెంకటనారాయణరావు యం. యల్. యె. పర్వ్వారి రామాచార్యులు (సాధనపత్రిక సంపాదకులు) కామినేని వెంకటప్పయ్య (కృష్ణా జిల్లారైతు సంఘాధ్యక్షులు) వక్తలుగా ధ్వారి మున్నగువారు హాజరైరి.

### తీర్మానములు.

మద్రాసు అగ్రికల్చరిస్టు రిలీఫు బిల్లు యీక్రింది సవరణలతో శాసనము చేయవలెనని మద్రాసు ప్రభుత్వమువారిని శాసనసభ్యులను యీసభవారు కోరుచున్నారు.

1. రైతువారీప్రాంతాలలోని కౌలుదార్లకును జమీందారీ ప్రదేశాలలోని కౌలుదార్లకును యీ బిల్లు వర్తించవలయును.

2. వ్యవసాయ కూలీలందరకు.

3. గ్రామములలో నివసించుచు గృహపరిశ్రమలపై ఆధారపడువారికి.

4. రివాజుగా యేర్పడివున్న సాంఘిక సేవలను గ్రామస్తులకు చేయుచున్న మంగలి, చాకలి, కుమ్మరి, వడ్రంగి, కమ్మరి మొదలగు వారికి భూములున్నను, లేకపోయినను కౌలుకుతీసుకొని జీవించుచున్నను యట్టివారికి బిల్లు వర్తించవలెను.

5. రైతులలో చిన్న పెద్ద భేదములు లేకుండా వ్యవసాయముమీదనే ½ వ వంతు ఆదాయమును పొందుచున్న వ్యవసాయకుల కందరికిని యీబిల్లు వర్తించవలయును. అట్టి వ్యవసాయదారులు 1938 సం॥ వరకు సవరించబడిన మద్రాసురాష్ట్రీ యొస్టేటుల్యాండు ఆక్టుక్రింద భూస్వాములుగా నుండరాదు.

6. గవర్నమెంటు శిస్తు వసూలు చేయుటకై గావించబడిన అన్నిదావాలకు, కేసులకు యీబిల్లు వర్తించవలయును.

7. "టక్కావీ" అప్పులకు, సహకారపరపతి సంఘాలనుండి రైతులు తీసుకున్న అప్పులకు, జాయింటుస్టాకు బ్యాంకుల అప్పులకు ఇంపీరియల్ బ్యాంకి అప్పులకు, 1937 సం॥ జూన్ 30 వ తేదికి ముందున్న రెంటుబకాయి లన్నింటికి మక్తాలకు యీబిల్లు వర్తించవలయును.

8. మారటోరియం మధ్యకాలంలో అప్పులకు వడ్డీ పెరగరాదు.

9. జమీందారీ గ్రామాదులలో మక్తారేట్లబకాయీలకుగాను 1937 వ సం॥ జూలై 14 వ తేదీనుండి వేలంవాబడి జమీందార్లకుగాని, ఇతరులకుగాని పోయిన రైతుల భూములను తిరిగి రైతుకే యిప్పించవలయును. కాని యితరులు యెవరైనా యీభూములను కొనినపుడు వేలం మొత్తంను చట్టము అములులోనికి వచ్చిన లగాయితు 6 మాసములలో రైతు చెల్లించకపోయిన యిది చెందదు.

10. ప్రస్తుతపు మంత్రివర్గము అధికారాలు స్వీకరించి నప్పటినుండియు బిల్లు అములు జరుపబడవలెను.

సుంకర సూర్యనారాయణ
ప్రధానకార్యదర్శి.
కృష్ణాజిల్లా రైతుసంఘము.


# "వసంత" తలంటుతైలము.




ఇది పచ్చిమూలికలతోను దుంపలతోను తయారు చేయబడినది. ఎక్కువ భాగం బాదం నూనె చేరియున్నది. టైఫాయిడు మొదలగు జ్వరములకు తలకు రాచిన వెంటనే అత్యధిక టెంపరేచరును తగ్గించును. ముఖ్యముగ మెదడుకోపములను నివారించును. చత్వారము, కండ్లనీరు కారుట, మంటలు, ఎరుపురిరుగుట, ఎండచూడలేకుండుట, పుసులుకట్టుట, దినములనాటి తలనొప్పి, మాడు పోటు, శరీర తాపము, క్షయసంబంధమైన ఉడుకు, పిత్త, మైకము, మొదలగు వ్యాధులకు దివ్యౌషధము. అనేక రోగ్యతాపత్రములు కలవు.

8 ఔన్సుల తైలముగల సీసా 1 కి రు 1-0-0
2 ఔన్సుల శాంపిల్ సీసా 1 కి రు 0-4-0

నందం కేశవులు,
బావకాలవీధి, నెల్లూరు.

# అద్భుత ప్రశ్న.

భూత భవిష్యత్ వర్తమానముల గూర్చి మానవులు ఊహించ సాధ్యంగాని విధంగా ప్రశ్నలు చెప్పబడును.

ప్రశ్నలు వ్రాసి పీటక్రింద పెట్టి పైన స్థాంబాళముపెట్టి దానిలో నీళ్లుపోసి ప్రశ్నకోరినారు చెప్పే రాశితాలు అవిటిలో ముంచబడును. వెంటనే సమాధానాలు వాటంతట అవి ఆకాశితంమీద వ్రాసియుండును.

ఇది ఎత్తిచెట్టుగాదు, కనికట్టుగాదు, ఇంద్రజాలంగాదు.

5 ప్రశ్నలకు— రు 1—9—0
పోస్టులోగూడా కోరవచ్చును.

కె. రామయ్య
జమీన్‌రైతు ఆఫీసు, నెల్లూరు.

# వ్రణ చికిత్స

అపరేషన్ అక్కర లేదు.

సమస్తవ్రణములకు ఆపరేషన్ అక్కరలేకనే చికిత్స చేయబడును. వచ్చు తీవ్రవ్యాధులు కాటుకలు చేయబడును. ప్రీతిగా ఉచితము.

నందం కేశవులు,
బావకాలవీధి, నెల్లూరు.

# విద్యాసంస్కరణ మహాసభ.

—(౦)—

## గాంధిమహాత్ముని అమూల్యమైన ప్రారంభోపన్యాసము.

### నిర్బంధోచిత విద్యావిధానము.

ప్రస్తుతం అమలులోఉన్న ప్రయిమరీ చదువు కొరకు ద్యోతించే వ్యయ ప్రయాసలన్నియును నిరర్థకములనియు, అరిష్టదాయకములనియు నానిశ్చితాభిప్రాయము. ఈ చదువు చదివెడు విద్యార్థులు తమతల్లి దండ్రులవలంబించెడు వృత్తి వ్యాపారములను ఎంతమాత్రమును తోడ్పడుకొనలేరు. తామే కులవృత్తులలో ప్రవేశించుటలో అభ్యస్తులను వారు అక్కరకు రమ్మటలేదు. మీదు మిక్కిలి ఈ చదువువల్ల విద్యార్థులు చెడుఅలవాట్లు నేర్చుకొని, బస్తీపోకడలను అభ్యాసపరులై నిజమైన విద్యావికాశ మనుటకెంత మాత్రమును అర్హమగునట్టి నాలుగు ఇంగ్లీషుముక్కలను నోటపల్కుట నేర్చుకొని మిడిమిడి జ్ఞానముతో మిడిసిపడుచున్నారు. కనుక, ఇటువంటి అనేకరకముల విద్యలవల్ల కలిగెడి అనర్థములను పోగొట్టవలెనంటే విద్యార్థులచేత ఏదైన చేతిపనులను చేయించవలెను. కాయకష్టముతో కూడిన విద్యాశిక్షణమే పైజెప్పిన అనర్థములకు తగిన ప్రతిక్రియగా నుండును. ఇట్టివిద్యాశిక్షణము నొసంగుటలో నాకొంత అనుభవము కలదు. నా కుమారులకును, ఇతర పిల్లలకును, దక్షిణాఫ్రికాలోను యిటువంటి శిక్షణమును నేను "టాల్‌స్టాయి ఫారం" (టాల్‌స్టాయి క్షేత్రమనను ఆశ్రమము) లో నొసంగి యుంటిని. అందట శిక్షితులైయుండిన పిల్లలు వివిధ కులములకును చెందినవారై యుండిరి. వారిలో తెలివి గలవారు మధ్యరకపువారు మందబుద్ధులు కూడా వుండేవారు. వీరందరికిని ఏదోఒక విధమైన చేతిపనిని నేర్పుచు తద్వారా చదువు చెప్పెడు వాడను. వడ్రంగముకాని, చెప్పులు కుట్టుటకాని నేర్పెడివాడను. అదెంటిని నేను అచటి జర్మనుయూదీయు డయినట్టియు, మాతృభాష అయినట్టియు, కాలెంబాకు గారికడ నేర్చుకొంటిని, ఆయన ట్రాపిస్టు మొనాస్టరీయను కాథలిక్కు క్రయిస్తవమతములో చేర్చుకొని యుండెను. నాపిల్లలును, యితరపిల్లలును, యిట్టి శిక్షణము పొందుటవలన వ్యర్థులు కాలేదు. కాని, నేను కోరినంత విద్యాశిక్షణముకాని, వారు కోరినంత చదువుగాని నేను నేర్పలేక పోతిని. కారణమేమనగా నాకుగల వ్యవధి తక్కువ, నాకుగల యితర వ్యవహార వ్యాపకము లెక్కువ.

నేను ముఖ్యముగానొక్కి వక్కాణించునది చేతిపనులలో శిక్షణముకాదు ఈప్రారంభిక విద్యాశిక్షణముద్వారా సాహిత్యము, దేశచరిత్ర, భూగోళశాస్త్రము గణితము, భౌతికశాస్త్రము, మొదలైనవి వారికి నేర్పవలయును ననునదియే నావాదనలోని సారాంశము. వెనుకటి యుగములలో చేతిపనులు తప్ప వానితోబాటు చదివెడు విషయము లేవియు నేర్పబడియుండలేదని మీరు ఆక్షేపించవచ్చును. కాని, ఆకాలంలో నేర్పబడిన వృత్తివిద్యలవల్ల విద్యావికాసము కలుగవలెననే సంకల్ప ముండేదికాదు. ఈ యుగంలో అనేక కులములలో పుట్టినవారు తమ కులవృత్తులనుకూడ మరచిపోవుచున్నారు. ఆఫీసులలో గుమాస్తాలుగా తయారగుచున్నారు. వారు పల్లెగ్రామములలో జీవించుటకు అసమర్థులు అనర్హులు నగుచున్నారు. ఈవిధంగా కాలపరిస్థితులు మారిపోవుటవల్ల, మంచి వడ్రంగిగాని, కమ్మరిగాని గ్రామములలో కానరావలెనంటె మందునకైన కానరాకున్నారు. మన చేతిపనులు క్రమక్రమముగా నశించిపోయినవి. మనము నిర్లక్ష్యముచేసిన మాలుతీయు పరిశ్రమ నేడు లాంకషైరునకేగి అచట వది విస్తరించి ప్రబలమైనది. ఇంగ్లీషువారి బుద్ధిసామర్థ్యమువల్ల నేడు లోకలోకమునకంతకును చూచి నేర్చుకొతగిన రీతిగా చేతిపనులు వృద్ధిచేయబడినవి. పరిశ్రమలను యంత్రాగారములవల్లనే వృద్ధిచేయవలెనా, చేతిపనులుగా యుంచవలెనా యను విషయములో నా అభిప్రాయము లెట్టిదైనను దానితో నిమిత్తములేకుండానే పై విషయములను నేను ప్రస్తావించి చెప్పితిని.

కాబట్టి ఏ చేతిపనినైనను, నేర్పునప్పుడు ఆ పని పాటులలో విద్యార్థి సాధకము చేయునప్పుడే మిగిలిన వివిధశాస్త్రములకు సంబంధించిన పరిజ్ఞానమునను విద్యార్థికి కలుగజేయవలెను. ఆ చేతిపనికి సంబంధించిన కళలు, శాస్త్రములు ఆ చేతిపనికి అనుబంధముగా నేర్పవలెను. తక్లీ (కదురు)తో నూలువడకుటను నేర్పునప్పుడు, వివిధ రకముల వస్త్రములగురించియు, భారతదేశములోని వివిధ ప్రాంతముల భూసార భేదములగురించియు, మన చేతిపనులు ఎట్లు చెడిపోయెనో ఆ చరిత్రాంశములను గూర్చియు, అందులకుగల రాజకీయ కారణములగురించియు, బోధించవలెను. ఆ సందర్భములోనే భారతదేశంలోని బ్రిటిష్ పరిపాలనా చరిత్రనుగూడ బోధించవచ్చును. ఆసందర్భములోనే కొన్ని లెక్కవివరములను, గణితమునుకూడ నేర్పవచ్చును. ఇటువంటి విద్యాపద్ధతిని నా మనుమనికి చదువు నేర్పుటలో నేను అవలంబించుచున్నాను. ఇట్టి చదువుపద్ధతివల్ల ఆ బిడ్డకు చదువుకొనుచున్నట్లే యుండుటలేదు. శిక్షణమును పొందుచున్నంతకాలమును ఆతడు నవ్వుచూ పాడుచునే యుండును.

* * *

### అహింసా ధర్మము.

మన పిల్లలు బస్తీలపాలుగాకుండా కట్టుదిట్టముచేయు నిమిత్తమై యిట్టి విద్యాశిక్షణము అత్యంతావశ్యకమై యున్నది. మనపిల్లలు, మనదేశ నాగరికతను, మన దేశీయ విజ్ఞానసంపదను, మన జాతీయ ప్రతిభను పూర్తిగ ఆస్వాదించి తమ జీవితములో ప్రతిఫలింప జేయగల్గునట్లుగా వారిని మనము తర్ఫీయతు చేయవలెను. వారికి స్వయం పోషణా సామర్థ్యము గల ప్రయిమరీవిద్యను నేర్పుటవల్లనే వారిని అరీతిగా తర్ఫీయతు చేయగలము. మరోవిధముగా సాధ్యము కాదు. యూరోపు ఖండములోని విద్యాపద్ధతులు మనకు తార్కాణములు కాజాలవు. యూరోపియనులకు హింసామార్గములంటే నమ్మకము మెండు. వారు ఏవ్యవహార విధానమును నిర్ణయించినను హింసాత్మకమైన భావముతోనే నిర్ణయించుచుందురు. రష్యాదేశములో సాధింపబడిన ఉత్కృష్ట విశేషములను నేను త్రుణీకరింపను. కాని వారి వ్యవహారపథకములుకూడ యుద్ధసన్నాహములను బొగ్గన్య హింసామార్గములనే ఆశ్రయించియున్నవి. ఇట్టిహింసా విధానమును భారతజాతి వర్జింప నిశ్చయించినయెడల, భారతజాతి అందుకొరకై పొందవలసిన క్రమశిక్షణమునకు యీ విద్యావిధానమే ప్రధానాంగముగా నుండును. ఇంగ్లండుదేశములో లక్షలకొలది ద్రవ్యము విద్యాభివృద్ధికి వెచ్చింపబడుచున్నదని చెప్పుచున్నారు. అమెరికావారు దీని అట్లే చేయుచున్నారని వినుచున్నాము. కాని, ఒక ముఖ్యవిషయమును మనము మరచిపోవుచున్నాము. వారు అరీతిగా వెచ్చింపగలిగెడి కోట్లకొలది ద్రవ్యము వారికి ఏరీతిగ లభించుచున్నది? ఇతరదేశముల వారిని వంచించి పీల్చిపిప్పిచేయుటవల్లనే గడింపగల్గుచున్నారు. ఈ రీతిగా పరరాజ్యముల ద్రవ్యమును పలువిధముల కాజేయుటయే గొప్ప ప్రయోజకత్వమని వారు భావించి ఆవ్యాపారతంత్రమునే ఒక పెద్దశాస్త్రముగా తయారుచేసినారు. ఆశాస్త్రములోనే తమపిల్లలను ఎంతద్రవ్యమైనను వెచ్చించి తర్ఫీయతు చేయుచున్నారు. కాని, మనము పరద్రవ్యాపహరణ సంకల్పతోరణితో ప్రవర్తింపజాలము కాబట్టి అహింసాధర్మమునే ఆధారముగా అవలంబించియున్న యీ విద్యావిధానముకంటె మరొక గత్యంతర విధానము మనకు లేదు.

* * *

పిల్లల చేతిలో తక్లీ చక్కని ఆటవస్తువువంటిది. మీదుమిక్కిలి లాభకరమైన పనిముట్టు నేటికిని, కొందరుపిల్లలు తమ తలిదండ్రులకు కొన్ని పనిపాటులలో కొంతవరకు తోడ్పడుచునే యున్నారు. సెగాను గ్రామములోని పిల్లలకు వ్యవసాయవిషయములు నాకంటె ఎక్కువబాగుగా తెలియును ఎందువల్లననగా వారు తమ తలిదండ్రులతోబాటు పొలములందు పనిచేయుచుందురు. పిల్లవాడు కదురుతో నూలువడుకుచు తన తలిదండ్రుల పనిపాటులందు వారికి సాయము చేయుచుండుటయే గాక, తాను తన గ్రామమునకును, తన దేశమునకునుకూడ సేవచేయవలసియున్నాడని గ్రహింపగల్గునట్లుగా విద్యాశిక్షణముండవలెను. తన దేశమునకు తన కాయకష్టమువల్ల కొంతవస్తుసామగ్రిని తయారుచేసి సమకూర్చవలసి యున్నదని గ్రహింపవలెను. ఇదొక్కటేవారికి తగినపాయము' మనపిల్లల చదువుసంధ్యలకై మన విద్యాశాఖామంత్రులు ద్రవ్యమును పోగుచేసి, ఖర్చుపెట్టినందువల్ల మనపిల్లలు అసహాయులగుదురని మంత్రులకు మనవి చేయుచున్నాను. ఈనూత్న విద్యాశిక్షణమువల్ల మనపిల్లలు స్వయంసహాయమును నేర్చుకొని తమ బ్రతుకుతెరువు తాము చూచుకోగలమను ఆత్మధైర్య విశ్వాసములు కలవారగుదురు. తమకష్టమువల్లనే తమ చదువునకయ్యెడి ఖర్చును తామే భరించగల సమర్థులగుదురు.

### సాంఘిక కలహములు.

మనదేశములో వివిధమతసంఘములకు కలహములు కలవు. అటులే యీకలహములు మనకు మాత్రమే సంభవించలేదు. ఇంగ్లండుదేశములో కూడ "వార్స్-ఆఫ్ రోజెస్" అను స్వదేశాంతః కలహములు పెద్దపోరాటములుగా జరిగియుండెను. నేడు బ్రిటిషు సామ్రాజ్యాధికారమునకు ప్రపంచమంతటను ప్రతికూలురైన శత్రువులు వెలసియున్నారు. మనదేశములోని మతకలహములను సాంఘికద్వేషములను అంతరింపజేయవలెనంటే, నేను నిర్ణయించిన యీనూతన విద్యావిధానములో మనపిల్లలను తర్ఫీయతు చేయవలెను.

---

### అన్నపూర్ణాదేవి దశమస్మారక సభ.

తే18ది బెజవాడలో శ్రీ కలగర రామస్వామి వారిగృహమున జరిగెను. కాశరపర్తి భావనారాయణ ధేర్మిజ్ గారు కౌన్సిలర్లు డాక్టరు గోవిందరాజులునాయుడుగారు, వియల్. శాస్త్రిగారు డాక్టరు శర్మ, ఆచార్యరంగా, కొమ్మారెడ్డి సత్యనారాయణ, శ్రీమతి భారతీదేవి, యీదుపుగంటి రత్నాబాయి, అల్లూరితిలకమ్మ, పొదిలి సుందరమ్మ మొదలగువారు వచ్చిరి. డా॥ గోవిందరాజులునాయుడు గారధ్యక్షతన సభ జరిగెను. కలగర రామస్వామి దంపతులు బంధుమిత్రులను పిలుచుటచే, స్వచ్ఛంధ సేవకులకు వారిచే వెలకొల్ప బడి నూతన స్తోత్ర పాఠశాలయందు అల్పాహారవిందు జరిగెను. నిరుపేదలకు భోజనము పెట్టబడెను.

కొత్తపేట డివిజన్ కాంగ్రెసు అధ్యక్షుడు.




## జీరకభ్రా

అజీర్ణం, అరుచి, వాంతులు, శూల, జ్వరం. తలతిరుగుట, నోట నీరూరుట, పైత్యవికారముల తక్షణం నిలుపును, వైద్యులచే పొగడ్తగాంచినది. రుచిగానుండును. వెల రు 0-4-0.

జీరకభ్రా ఆఫీసు, తిరుపతి.

అన్ని మందులషాపులలో దొరకును.

---

## "తెలుగులా" బుక్కులు.

| | |
|---|---|
| ఎస్టేటుల్యాండు ఆక్టు (యినాములఆక్టు) దావాలు, పిటిషనులు, కాలము, తెలుగు పెద్యూల్లు చేర్చి- | 1-4-0 |
| ఋణపరిష్కార చట్టము కొత్తఆక్టు | 0-6-0 |
| మోటారుబండ్ల చట్టము | 0-6-0 |
| గ్రామకోర్టుల చట్టము 1937 వరకు సవరణలు సివిల్ క్రిమినల్ చేర్చి- | 0-8-0 |
| రిజిస్ట్రేషన్ ఆక్టు. | 0-12-0 |
| హిందూలా సారాంశము- | 0-8-0 |
| ఆస్తిట్రాన్సుఫర్ చట్టము- | 0-8-0 |
| ఫ్యాక్టరీ ఆక్టు- | 1-0-0 |
| సివిల్ ప్రొసీజరుకోడు (1937 సం॥ సవరణ నోటులతో 600 లు- | 8-8-0 |

తెలుగులా రిపోర్టులు ప్రతినెల 1, 15, తేదులయందు బుక్కులుగా వెలువడును. అన్నిహైకోర్టుల ప్రీవికౌన్సిలు తీర్పులు, కొత్త ఆక్టులు జి. ఓ. లు ప్రకటించబడుచుండును.

సంవత్సరచందా 8-0-0

మేనేజరు,

తెలుగు లాజర్నలు ఆఫీసు, నెల్లూరు.

---

గ్యారంటీ గ్యారంటీ

సంగీత పాఠకులు

డ్రామా యాక్టర్లు సేవింపదగిన

## గంధర్వ కిన్నర స్వరామృతం.

గానకళ నభివృద్ధికి దెచ్చుటయందీ మందు అమృతతుల్యం, ఆశ్రిత కల్పతరువు. మృదుమధుర స్వరగాత్రసంధాయిని లోం గుటగొంతుక కలవారి పాలిటి కల్పనమై ఆశ్చర్యమగు కోకిలస్వరమును గూర్చుటయందు దీనికిదియేసాటి. నేటేల ఇదివాడిచూచి ధన్యులగుండు, గుణము లేదని ఋజువుపరచిన డబ్బు వాపసు చేయబడును. 15 దినములకు సరిపడు డబ్బా 1-కి రు 2—0—0.

(పోస్టేజి ప్రత్యేకం)

శ్రీవాణి అండ్ కో, అల్లీపురం

వాల్టేరు ఆర్. యస్.

---

ఉచితం! నవా సంజీవి. ఉచితం!!

ఇది గొరుకు మరకు పత్రింటు కుష్ఠసంకటపు వ్యాధులను పారింపుటయేగాక మహాకుష్ఠువులను మారించుటలో రామబాణం వంటిది. పోష్టు ఖర్చు 0—2—0 అణా బిళ్లలు పంపవలెను.

యస్. వి. శాస్త్రి అండు కో.,

ముప్పవరం, పెరిజేపల్లి.

నెల్లూరు జిల్లా.

"The Natiol movement of 1920 has entailed great sacrifices on students, lawyers and politicians but the greatest of these, was that demaned of the yonngest amongst the citizens. For a student to renounce his degree, the one cherished goal f his juivanile ambitions, is perhaps a piece of responce to the Nationl call which, few have yet been abl to estimate at its true worth. But more trying even was it, when the movement had ebbed away, to the Non-Co-operaters of the high tide not to revert to their colleges Young Narayanamurti has successfully withstood both the temptations and passed through an ordeal of fi e. All these years be has been giving as the Editor of "Andhra Vani" in 1918 and as the Editor of the "Kalinga" subsequentl , all that is best in him to the service of his Country"

*Dr. PATTABHI,*
*(Dec, 1928)*

# ఆజన్మ కాంగ్రెసువాది - ప్రజానాయకుడు.

## త్యాగమూర్తి- న్యాయపతి నారాయణమూర్తిగారు

———:0:———

> నారాయణమూర్తిగారి స్వాతంత్రరక్తి, కాంగ్రేసభిమానము, ప్రజాసేవానురక్తికి తార్కాణం వారి త్యాగసీలతే!
>
> రైతు-జమీందారీ రైతు సమస్యలపట్ల వారుజూపు ఆదరాభిమానానికి తార్కాణం వారిసంపాదకత్వాన వెలువడు 'వాహినీ పత్రికా' రచనలే!
>
> కావున యిట్టి నూత్న చైతన్యభావ విలసితమగు ఆంధ్రరైతు భావిభాగ్యోదయానికి కలలుగను నారాయణమూర్తివంటి దేశారాధకుని, విజయనగర మహారాజాగారి దుర్మరణంచే ఖాళీ బడ్డ మద్రాసు శాసనసభా సభ్యత్వానికి ఎన్నుకోవడం ముఖ్యావసరం. ఇది మా సలహామాత్రమేకాదు; ఆంధ్ర రైతులోకపు వాంఛగూడ.
>
> ఆంధ్ర కాంగ్రేసు సంఘంవారు అభ్యర్థి నిర్ణయ సూచనలో నారాయణమూర్తిగారికే తప్పక అవకాశమిత్తురని నమ్ముచున్నాము.

వీరి జననము 1897 బరంపురంలో. జనకులు శ్రీ శ్రీ న్యాయపతి రామానుజస్వామి పంతులు బి.ఏ.బి.యల్. గారు. కళింగాంధ్ర ప్రాంతములో గత శతాబ్దాంతమునందును, ఈశతాబ్ద ప్రారంభమునందును, ఉన్నత న్యాయవాదిగను, మహాపండితులుగను, నిష్కళంక సచ్చరిత్రులుగను, గొప్ప సంఘ సంస్కర్తలుగను ప్రజాహిత జీవనమునందలి ప్రధాన పురుషులుగను మహోన్నత స్థానముల నలంకరించి, 1911 సంవత్సరమున ఐదవ జార్జి చక్రవర్తి కాశీసేవను సందర్భమున ప్రత్యేకాహ్వానముపై యింగ్లాండు దేశమునందును యూరోపు ఖండమునందలి కొన్ని ప్రాంతములలోను పర్యటనము చేసివచ్చినవారు. ఆంధ్రాంగ్ల భాషలలో అనేక ఉద్గ్రంధముల రచించినవారు. ఆనాటి గంజాం న్యాయవాద వర్గమునందు మకుటములేని రాజావలె సుమారు 20 సంవత్సరముల కాలము న్యాయవాదవర్గ నాయకులుగను, అధ్యక్షులుగను "అజాతశత్రు" లనబరగినవారు.......

వీరి మామగారు శ్రీ శ్రీ గాదె రాఘవరావు పంతులు బి.ఏ.బి.ఎల్. గారును, న్యాయవాద మహానాయకులుగను, రెండుతడవలు మింటో మార్లే సంస్కరణలనాటి శాసనసభా గౌరవనీయ సభ్యులుగను, గంజాం జిల్లాలోని అన్ని సదుద్యమములకును ఆధారభూతులుగను గొప్పపేరు ప్రఖ్యాతులను బడసినవారు.

మాతృపితృపాంతరములుగా గంజాం-విశాఖపట్టణము ప్రాంతములలో సమధిక గౌరవోపేతమైన యిన్నియన్ని మహత్తర మహాకార్యములకు గణుతికెక్కిన వంశీకులు[illegible] జెందినవాడగుటచేతనే నేటిత్యాగమూర్తి న్యాయపతి నారాయణమూర్తిగారు ఆజన్మ ప్రజాసేవకులుకాగల్గిరి.

అపారమైన కాంగ్రెసుభక్తి, అచంచలమైన ప్రజాసేవాదీక్ష- యివే, నారాయణమూర్తిగారి ఉగ్గుపాలతో నలవడిన గుణవిశేషములు. చెక్కిళ్లపాలుగారు చుండిన తనపదియేండ్ల ప్రాయంపు 9-వ యేట నే కలకత్తాలో 1906 వ సంవత్సరములో దాదాభాయి నౌరోజీ అధ్యక్షతను జరిగిన కాంగ్రెసు మహాసమావేశమును కూడ కన్నులారచూచిన ఆజన్మ కాంగ్రెసు వాది.

1908 వ సంవత్సరములో మద్రాసులో డాక్టరు రసబిహారి ఘోషుగారి అధ్యక్షతను జరిగిన కాంగ్రెసుకు బాబూసురేంద్రనాధ బెనర్జీగారితో స్పెషలు ట్రెయినులో బరంపురంనుండి మద్రాసు వరకు ప్రయాణముచేసి, ఆకాంగ్రెసు కన్నుయగూడైన బాలకాంగ్రెసు భక్తుడు.

1910 లో కర్నూలులో జరిగిన మద్రాసు రాష్ట్రీయసభలో 13 యేండ్ల బాలుడుగా చేతిపెట్టు బుచ్చుకొని అన్నటుకు వచ్చియుండిన దక్షిణాఫ్రికా భారతీయుల సహాయార్థము నిధిని ప్రోగుచేసిన స్వఛ్ఛంద సేవకుడు.

1910 లో ప్రారంభించి 1911 వరకు "ఆంధ్రపత్రిక" కు వార్తలను వ్యాఖ్యలను పంపుచుండిన యువకుడైనాడు.

1913 వ సంవత్సరపు బాపట్ల ప్రథమాంధ్ర మహాసభకు గంజాం మండలమునుండి ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రపుత్రుడు.

1914 లో తన ప్రథమాంధ్రోపన్యాసమును చేసినాడు, బెజవాడలో జరిగిన ప్రథమాంధ్ర రాష్ట్ర గ్రంథాలయ సభలో...... ఆంధ్రపత్రికా విలేఖరిగను, వ్యక్తిగతముగానూ, ఈప్రాంతములలో ఆంధ్రోద్యమ ముఖ్యప్రవర్తకుగా విఖ్యాతికెక్కినాడు.

1915 వ సంవత్సరములో ప్రథమాంధ్ర విద్యార్థి మహాసభా స్థాపకులలోనొక్కడు. అంతకొరకై రాష్ట్రములోని, రాజమండ్రి బందరు మున్నగు కొన్ని ముఖ్యస్థలములలో సంచారమునుకూడ చేసినాడు.

1915 సంవత్సరములో గంజాంమండల రాజకీయ మహాసభా స్థాపనకు ముఖ్యకారణ భూతులలో నొక్కడు. తాను విద్యార్థియయ్యు, యీరాజకీయసభల కార్యకలాపమెల్ల తెర వెనుకనుండి నడిపించుచుండిన ప్రతిభాశాలి నారాయణమూర్తియే.

1915 లో సత్యేంద్రప్రసన్న సింహాగారి అధ్యక్షతను లక్నోయందు జరిపిన హోంరూల్ లీగు స్థాపనసభలోపాల్గొని వచ్చినది మొదలు స్వరాజ్యాందోళనమునందు నిమగ్నుడైన దేశభక్తుడు.

1917 లో గంజాం విద్యార్థి సమ్మేళనమును స్థాపించి నాలుగు సం॥ కాలము దానిని జయప్రదముగా నిర్వహించిన యువకుడు.

1918 లో 'ఆంధ్రవాణి' పత్రికను స్థాపించి, నిర్వహించి రాష్ట్రవిఖ్యాతిని గడించినాడు.

1919 లో ఆంధ్రరాష్ట్ర సాహిత్య సమ్మేళనమునకు ప్రధాన కార్యదర్శి.

గాంధీ సత్యాగ్రహోద్యమోపక్రమణమున పాల్గొని 1919 ఏప్రెల్ పంజాబుదురంతములను ఖండించుచు వ్రాసినవ్యాసములకే 'ఆంధ్రవాణి' 500 రుల ధరావతును వదలుకొన్నారు గవర్నమెంటువారు.

1920-21 లో సీనియరు బి. ఏ. విద్యార్థిగా డిగ్రీని కాలదన్ని అసహాయోద్యమములోనికురికిన ప్రప్రథమ విద్యార్థిబృందమునకు చెందినవాడు.

నాటికి నేటికీ వెనుచూపులేకుండ యేకాగ్రతతో నాయుద్యమమునకే తనజీవితసర్వస్వమును సమర్పించినవాడు.

1921 లో ఆంధ్రరాష్ట్రసభలు బరంపురంలో జరిగినప్పుడు ప్రధానకార్యదర్శి నారాయణమూర్తిగారే.

అసహాయోద్యమమునందితడు వ్రాసిన వ్యాసములకు రూ 500 ల ధరావతును కోరినారు గవర్నమెంటువారు.

నారాయణమూర్తిగారి అకుంఠితదేశాభిమానమును "ఆంధ్రవాణి" నిర్భయప్రజాసేవనూ ఉగ్గడించుచు 1921 ఆంధ్రరాష్ట్రసభలో దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారే తీర్మానము నంపాదించిన గౌరవమును పొందినవాడు.

కాని అంతలోనే వాతపత్రికా శాసనము రద్దగుటచే ఆ అవాంతరము గడచిపోయినది. 1922 లో ప్రథమకారాగృహవాసము అబ్కారీ డేలముల పికెటింగులో ...ఇప్పటికార్మికమంత్రి గిరిగారు, ఉన్నవ రామలింగం మేస్టరుగారు, శ్రీ శ్రీ మల్లాది కృష్ణమూర్తి పంతులుగారు, ఒకే కేసులో వీరితోటిముద్దాయిలు.

1922 లో ఆంధ్రదేశము నాయకులంతా సీ॥ అర్॥ దాసుగారి శాసనసభా ప్రవేశకార్యక్రమమునకు వ్యతిరేకించినారు, ఆవాదమును బలపరచిన బహుకొద్దిమందిలో నారాయణమూర్తిగారొకరు.

1923 లో వీరు "ఆర్యావర్త" మను ఆంగ్ల వారపత్రికను స్థాపించిరి. దానికి వీరిజనకులే సంపాదకులు.

23-24 లలో వెనుకటి అసహాయోద్యమ ప్రముఖులెందరో వెనుకంజవేసి, తమతమ వృత్తులకు పాఠశాలలకు మరలిపోయినను నేటి ఉత్తర విశాఖ ప్రాంతములో అవిచ్ఛిన్నముగా కాంగ్రెసు పతాకమునునిలిపి నిర్వహించుచుండిన ప్రధాన వ్యక్తి సర్వదా నారాయణమూర్తిగారే.

1926 శాసనసభ ఎన్నికలలో నాజిల్లాఎలెక్షను బోర్డు కార్యదర్శిగా సర్. ఏ. పి. పాత్రోగారి కెదురుగా నీతడు నడిపిన ప్రచారకార్యక్రమము నాటికీ నేటికి మరచిపోలేరు ఆప్రాంతీయులు.

ఆయెలక్షన్ల సందర్భమునందే "కళింగా" యెలెక్షను పబ్లిమెంట్లు సరిగా గవర్నమెంటుకు చేరలేదని ప్రెస్ఆక్టుక్రింద రు 500 ల జరిమానా కూడ విధింపబడెను.

1927 లో భారతి ముద్రణాలయ స్థాపనము. గాంధిగారా డిశెంబరులో గంజాంలో పర్యటన మొనర్చినప్పుడు వీరాకార్యక్రమమునకు ముఖ్య కార్యదర్శులు.

1928 నుండి 1935 వరకు అఖిలభారత కాంగ్రెసు సభ్యులు.

1924-29 సంవత్సరముల మధ్య సంపూర్ణ స్వాతంత్ర్యోద్యమమునకును, యువజన ప్రబోధ కార్యక్రమమునకూ ప్రచారము చేయుచుండెడివారు.

1930 సత్యాగ్రహోద్యమములో నీతడొనర్చిన సేవ అద్వితీయమైనది. నిర్వీణమై, నిస్తేజమైయుండిన గంజాం మండలమున నీతడు రగుల్కొల్పిన ఉత్సాహాగ్నులలు మరువతగనివి.దండి వెనుక లిడిగీ ప్రముఖస్థానమును వహించి, ఆంధ్రదేశ కీర్తి అంతటి చంద్రికల నఖిలభారతావనియందు వ్యాపింపజేసిన నాపడాఉప్పుగల్లీలదాడి ప్రతిభా విశేషమంతయు నారాయణమూర్తిగారిదే. అదివిషయము అల్లాల గోపాల ప్రసిద్ధమైన చరిత్రాత్మిక సత్యము.

1930లో ఒక సం॥ కఠినశిక్ష, గాంధీ,యిర్విన్ ఒడంబడికతో విడుదల......

జెయిలుకుపోకముందే యితడు కానీ దినపత్రికగా ప్రకటించుచుండిన "కళింగ"నుండి ధరావతు కోరుటచేనది ఆగిపోయినది. దానిస్థానమందే "భారతీ పత్రిక" అర్ధణా దినపత్రికగా వెలసినది.

1931 లో గుంటూరులో జరిగిన చరిత్రాత్మికమయిన ఆంధ్రసభలకు జాతీయపతాక సంస్థాపనా మహోత్సవమును జరిపినది నారాయణమూర్తిగారే.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమునకు కార్యదర్శిగా ఎన్నుకోబడి, రాయలసీమ ప్రాంతములలోను, చిత్తూరుజిల్లాలోను చాలా పర్యటనముచేసి ప్రచారము చేసినాడు. ప్రత్యేకముగా హిందూస్థానీ సేవాదళ స్థాపనకై కృషిసల్పినాడు.

1932 లో తిరిగి సత్యాగ్రహము ప్రారంభము నాడే బరంపురంలో పోలీసుకాల్పులూ... ఒక మరణము ప్రళయ భీభత్సము.

ఆనాటి సంఘటనలన్నిటికీ వెనుకనుండి నడుపుచున్న నారాయణమూర్తిగారి నాయకత్వమే కారణమని, యీతని అరెస్టుచేసి ఆరు మాసాల శిక్షవిధించి కడలూరు జెయిలుకు పంపించారు.

1932 నుండి 35 వరకూ గంజాంజిల్లా సరిహద్దు సమస్యాందోళనము. ఆంధ్రుల పక్షముగా వాదమును ఆందోళన సాగించిన ముఖ్యులలో నారాయణమూర్తిగారొకరు.

వీరాసందర్భములోనింగ్లాండుకూడా వెళ్లవలసియుండినది కాని అది తప్పిపోయినది.

మిగతా 12 పేజీలో చూడుడు.

# జమీన్ రైతు

5—11—37.

## ఆంధ్ర రాష్ట్రము.

ఆంధ్ర రాష్ట్ర తీర్మానముపై అఖిల భారత కాంగ్రెసు సంఘంవారి ముద్ర గూడబడినది. ఇదివరకున్నంటే నేను యీ ముద్ర అత్యంత విలువగలదిగదా? ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పక అనులుజాపి తీరవలెనేగాని తిరస్కరించ వీలులేదు. ఈ విషయాన్ని గూర్చి గా॥ ప్రకాశం పంతులవారు శ్రీకాకుళ ఉపన్యాసంలో

"ఆంధ్ర రాష్ట్రము విషయమై ఆందోళన నలుపడానికి నేను మంత్రిస్థానంలో ఉండడంచేత ప్రచార ప్రబోధం చేయుటానికి అభ్యంతరంగాఉంది. భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సిద్ధాంతంగూడ అఖిలభారత కాంగ్రెసు కార్య సంఘ సభలో తీర్మానం కావింపబడింది. ఆంధ్ర కర్నాటక రాష్ట్రములు ప్రత్యేకపరుప తీర్మానింపబడెను. మరియు వాటి విషయమై మద్రాసు, బొంబాయి రాష్ట్ర ప్రభుత్వాలకు తగు ఏర్పాటులకై యాలోచింప కోరబడెను. గాన ఆంధ్రరాష్ట్రము ఏర్పడును."

అని ఆశీర్వదించిరి. ఇంతమాత్రంతో ఉదాసీనం వహించడానికిలేదు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రేసువారును, ఆంధ్రోద్యమ ఉపసంఘంవారును, ప్రజాప్రబోధంజేసి ప్రతిపూర తీర్మానాలుచేయించి ప్రభుత్వ మందిరాలునింపాలె. ఆంధ్ర శాసనసభ్యులంతా ఒకటిగా సమావేశమై ప్రధానమంత్రిగారిని దర్శించి తగిన కృషిసేయవలె. పార్టీలోగూడా యీ ప్రశ్నకు ప్రాధాన్యం సంపాదించి వెంటనే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని విభజింప పాటుబడ కోరుచున్నాము.

---

## మహాత్ముని ఆరోగ్యం.

గాంధి మహాత్ముడు మొన్న కలకత్తాలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు సభలకు వచ్చియుండిరి. వీరు యీమధ్య హెచ్చుపనిజేసి బడలియుంటచే నీరసం హెచ్చుగాయుండెను. రక్తపు పోటు జాస్తిగాయుండెను. వైద్యులు విశ్రాంతి అవసరమని తెలుచు చ్చెచునేయుండిరి. కాని విధిలేని కార్యక్రమంలో నిమగ్నులుగాక తప్పదయ్యెను. 1 తేది నాడు కార్యసంఘ చర్యలలో పాల్గొని రి. సాయింత్రం ప్రయాణమగుటకు ముందు భోంచేయబోయి అకస్మాత్తుగా స్మారకం తప్పి పడిపోయిరి. అంతా గల్లంతైనది. వైద్యులంతా పరుగెత్తుకొని వచ్చిరి. కొంతసేపటకి తెప్పరిల్లెను. అనారోగ్యంతోనున్న డాక్టరు రవీంద్రనాథఠాగూర్ గారుగూడ డోలీలో మహాత్మునిసన్నిధి కరుదెంచిరి.

ఈశ్వరుని కటాక్షంవల్ల యిప్పుడు కొంతనెమ్మదిగాయున్నది. వారి కార్యక్రమమంతా ఆపబడింది కలకత్తాలోనే విశ్రాంతి బొందుచున్నారు. దయామయుడైన పరమేశ్వరుడు గాంధి మహాత్మునికి అచిరకాలంలోనే సంపూర్ణారోగ్యం ప్రసాదించుగాక.

---

## మారుటోరియ రాయబారం

మారుటోరియ రాయబార వర్గం వారు 14 తేది రంగాగారి అధ్యక్ష్యాన మద్రాసులో ప్రధాన మంత్రి గారిని దర్శిస్తారు.

ప్రతిజిల్లా నుండీ 10 మంది ముఖ్య రైతులు మద్రాసు వాహినీ ఆఫీసుకు చేరవలెను.

—ఆంధ్ర రైతుసంఘం.

## చైనా జపాను యుద్ధము

### తొమ్మిది ప్రభుత్వాల సమావేశము.

చైనా జపాను యుద్ధమును పరిష్కరించుటకు బ్రూసెల్సునగరమున తాత్కాలిక బెల్జియమ్ విదేశాంగమంత్రిగారి అధ్యక్షతన 9 రాజ్యముల సమావేశము 3 వ తేదిన ప్రారంభమాయెను. చైనా జపాను సమస్యను రెండుపక్షములవారికి అనుకూలమగు విధానముగ పరిష్కరించుటయే యీ సమావేశవుద్దేశమని యునైటెడ్ స్టేట్సు ప్రతినిధి తెలిపెను. జపాను ప్రతినిధి రాకపోయినందున ఇంగ్లండు ప్రతినిధి ఈడెన్ గారు విచారము తెల్పిరి. జపాను యీసమావేశమును బహిష్కరించుటకు కారణము జపాను ప్రభుత్వంవారు బొంబాయి నందలి జపాను కాన్సిలుగారికి పంపిన వుత్తరములో తెలుపబడెను. జపాను చైనా జాతీయాభివృద్ధి కెంతో తోడ్పడెననియు ఎన్నియోమేళ్లు చేసెననియు, కాని వాటినన్నిటిని చైనా మరచిపోయి చైనాలో జపానువారి ఆస్తిని, హక్కులను, నాశనముచేయుటకు ప్రయత్నించెననియు, చైనాలో సైనికులకు, ప్రజలకు కుడప పాఠశాలలోని బాలురకు ప్రతికూలభావము చూపబడెననియు జపానువర్తకమునకు భంగము కలుగుటయే గాక, జపాను దేశీయులకు ప్రాణోపాయముకూడ కల్పించెననియు చైనా అన్యాయముగ ప్రవర్తించినను సమితి జపాను అక్రమముగ ప్రవర్తించెనని నేరముమోపి చైనాకు సహాయము చేయవలెనని విజ్ఞప్తిని ప్రకటించెననియు జపానుపై నిందమోపిన రాజ్యములే విశేషముగ బ్రూసెల్సులో సమావేశమగుచుండుటచే అది స్వార్థపరుల సమావేశమగునుగాని, నిష్పక్షపాతముగ నుండజాలదనియు, అందువలన యీ మహాసభవలన న్యాయఫలితమేమియు కలుగజాలదుకనుక జపాను పాల్గొనుటలేదనియు తెలుపబడెను.

బ్రిటను అమెరికా ప్రతినిధులు ఏకాభిప్రాయము కలిగియుండిరి.

# బాట్లివాలా రాజద్రోహపు కేసు.

—(o)—

## నెల్లూరు సెషన్సు కోర్టులో 4 తేది విచారణ ప్రారంభము.



బాట్లివాలాగారు వెంకటగిరిలో సెప్టెంబరు 8 తేది ఇచ్చిన ఉపన్యాసము రాజద్రోహకరముగనున్నదని 124 ఎ సెక్షను క్రింద మోపబడినకేసు 4 తేది నెల్లూరుజిల్లా సెషన్సు జడ్జిగారియెదుట విచారణ ప్రారంభమయ్యెను. కోర్టుహాలులోనికి ప్యాసులుయివ్వబడెను. పత్రికావిలేఖరులు, ప్లీడర్లు మరికొందరు ప్రముఖులుమాత్రమే రానివ్వబడిరి. వెలుపల రోడ్డుమీద కేయిమందికిపైగా ప్రజలు మూగియుండిరి.

ప్రాసిక్యూషనుతరపున వి. యల్. ఎతిరాజుగారు ఆపసెర్లకు కేసువిషయము తెలియజెప్పుచు ప్రభుత్వోద్యోగులపట్ల నీచమగుఅభిప్రాయములను వెలిబుచ్చుట 124 ఎ సెక్షను క్రిందికివచ్చుననియు. చట్టప్రకారము యేర్పడిన ప్రభుత్వమునగా ఇండియానుపాలించుటకు ప్రభుత్వమువారు నియమించిన ఎగ్జిక్యూటివ్ అనియు, ముద్దాయి ప్రభుత్వముపై ద్వేషముకు పురికొల్పి, ప్రజలను విప్లవమునకు ప్రోత్సహించెననియు, ప్రాసిక్యూషను లోకల్ గవర్నమెంటువారిచే శాంక్షన్ చేయబడినదనియు తెలిపెను.

### ప్రాసిక్యూషను తరపుసాక్షులు

ప్రాసిక్యూషనుతరపున ముగ్గురుసాక్షులు విచారింపబడిరి.

మొదటిసాక్షి మద్రాసు సి. ఐ. డి. డిపార్టుమెంటుకుచెందిన పోలీసుఇన్స్పెక్టరు కే. అయ్యాస్వామిగారు సి. ఐ. డి. స్పెషల్ బ్రాంచి సూపరింటెండెంటుగారి వుత్తర్వుపేరకు జిల్లామేజస్ట్రేటుదగ్గర ముద్దాయి గురించి పైకంప్లెయింటును మొదట దాఖలు చేసెననియు, ప్రాసిక్యూషను చేయుటకు ప్రభుత్వవుత్తర్వు కలదనియు, ఆవుత్తర్వుమీద మద్రాసుప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి. యస్. బ్రాకన్ బరీగారి చేవ్రాలుకలదనియు తెలిపెను.

రెండవసాక్షి షార్టుహాండురిపోర్టరు యమ్. యస్. నారాయణఅయ్యరుగారు. ముద్దాయి వుపన్యాసమునకు శ్రోతలు చాల వుత్సాహపూరితులైరనియు,, ముద్దాయి వుపన్యాసమును ముగించుచు "విప్లవం" అని పలుకగా శ్రోతలందరు "వర్ధిల్లుగాక" అని యేకకంఠముతో వుచ్చరించిరనియు, దీనిఅర్థము "విప్లవము చాల కాలము వర్ధిల్లుగాక" అనియు, తాను నిమిషమునకు 160 మాటలు వ్రాయగలననియు, సభలో షుమారు 800 మంది వుండిరనియు తెలిపెను.

షార్టుహాండు నోట్సు సరిగా వ్రాయబడిన తరువాత వేలూరు ట్రెయినింగుస్కూలులో ఆనోట్సు దాఖలుచేయుట ఆచారమనియు, కాని ఆ డాక్యుమెంటు అటుల దాఖలుచేయబడినదని ఋజువుచేయుటకు యేలాటి ఆనవాలులేదనియు తన వుపన్యాసముయ వ్రాసిన పుస్తకాలు తన ఆఫీసర్లచే యివ్వబడినవని ఋజువుచేయుటకు ఆధారములేదనియు, పేజీలకు నెంబర్లు లేవనియు, పుస్తకములు మార్చివేసినచో కనుగొనుటకు వీలులేదనియు, తాను రిపోర్టుచేసినది సత్యమో, అసత్యమో నిరూపించుటకు వేరే యితరమార్గము లేదనియు, దానిమీదనే ఆధారపడవలెననియు, తననోట్సులో వుపన్యాసము చాల వుత్సాహములో శ్రోతలు వినిరని వ్రాసియుండలేదనియు ఒప్పుకొనెను.

మూడవసాక్షి స్పెషల్బ్రాంచి సబ్ ఇన్స్పెక్టరు కే. వెంకటరామఅయ్యరుగారు ఉపన్యాసము వుత్సాహపూరితముతో ప్రజలు వినిరనియు, వుపన్యాసాంతమున "విప్లవము చాలకాలము వర్ధిల్లుగాక" అని కేకలువేయబడెననియు చెప్పెను. అల్లూరు సీతారామరాజును తెలుసునెను. తానుగోదావరిజిల్లాలో వుద్యోగము నందుండెననియు, సీతారామరాజు బ్రతికివున్నాడను ప్రజాభిప్రాయమును తానెన్నడును వినియుండలేదనియు, చెప్పెను. రాజును కాల్చివేయబడుట తాను స్వయంగా చూడలేదనియు, డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు "జన్మభూమి" అనుపత్రికలో రాజు కాల్చివేయబడలేదనియు, సజీవుడై యున్నాడనియు, వ్రాసినవ్యాసమును తానుచదువలేదనియు చెప్పెను. 8 వ తేదిన వెంకటగిరిలో వుండినటుల ఋజువుచేయుటకు బత్తాబిల్లుతప్ప మరేయితరమైన ఆధారము, సాక్ష్యములేదని అంగీకరించెను.

నేరమునుగురించి తనసంజాయిషి యేమని కోర్టువారు ముద్దాయిని ప్రశ్నింపగా తాను నిర్దోషియనిచెప్పుచు క్రిందివిధముగ తనస్టేటుమెంటునందు తెలిపెను.

ఈరోజున ముద్దారి అన్నపూర్ణయ్య, అన్నాప్రగడ కామేశ్వరరావు ప్రభృతులను విచారింతురు. డిఫెన్సు సాక్షులు విచారింపబడెదరు. ఆంధ్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు పట్టాభిసీతారామయ్య అసెంబ్లీ అధ్యక్షుడు గా॥ బులుసు సాంబమూర్తి గారలు కేవు సాక్ష్యమిచ్చెదరు.

ముద్దాయితరపున కూములూరు వెంకటశివరామయ్య బి. ఏ., బి. యల్. గారు కేసునడిపిరి. వెన్నెలకంటి రాఘవయ్య బి. ఏ., బి. యల్. పి. యస్. సుబ్బరాయన్, బి. ఏ. బి. యల్. గారు శివరామయ్యగారికి సహాయముచేసిరి.

### బాట్లివాలా స్టేటుమెంటు

"నాఉపన్యాసము సక్రమముగ రిపోర్టుచేయబడలేదు. ఆనేకచోట్ల ఒకదానికొకటి సంబంధము లేకుండా చేయబడియున్నది. కునకలు కునకలుగా చేయబడియున్నది. నేనుచెప్పినమాటలు రిపోర్టు చేయబడలేదు. రిపోర్టంతటను భావసరిగ్గాలేక తప్పులతో నిండియున్నది. [illegible] నా మాటల్లో చేయబడలేదు భావము [illegible] తార్కాణము [illegible] రిపోర్టులో "ఎ" మార్కు [illegible] బ్రిటిషు గవర్నమెంటును [illegible] చెప్పియుండలేదు; [illegible] చేయబడిన దానిలో యేలాటి [illegible] నిభార్యగనుండదు; [illegible] నేనుమాట్లాడి [illegible] రించు [illegible] న్నవి. వాతత్వమునకు [illegible] రేకంగా వున్నది కూడాను [illegible] మార్కు పెట్టబడిన

లేరాలో "మనలను కాల్చుటకు వారికి జీతము లివ్వబడుచున్నవి" అనుమాటలుకూడా నేను చెప్పినవికావు. అల్లూరి శీతారామరాజు రావును గురించి నేను చెప్పినమాటలు సరిగా రిపోర్టుచేయ బడలేదు. అల్లూరి శీతారామరాజు రావును గురించి ప్రజాభిమానము యెటుల తెలుపుచున్న విషయ మునుగురించి మాత్రమే నేను చెప్పితిని. రావును గురించిన యదార్థవిషయ మేటులుండినను అది ప్రాముఖ్యమైనది కాదనికూడ చెప్పియుంటిని. ఈవిషయములు రిపోర్టులో వ్రాయబడియుండ లేదు. ప్రజలను విప్లవమునకు ప్రోత్సహించుట గాని, విప్లవము చేయుటకుల ప్రోత్సహించు వుద్దేశముగాని నాకు వుపన్యాసమిచ్చునపుడు మెదటనుండి అభివుండలేదు.

సంఘీభావమే బలమని మాపుటకు, అది ప్రస్తుత శాంతికారణమున ఎక్కువబలము కలిగియుండు ననియు, తెల్పుటకు అనవసర తిరుగుబాట్లను గురించి హెచ్చరించుటకు చరిత్ర సంబంధమైన తార్కాణముగ శీతారామరాజును గురించి ప్రస్తావింపబడినదేగాని, మరేవుద్దేశముతో గాదు. దేశ కాలపరిస్థితులయందు ప్రస్తుతము యేర్పడియుండే మార్పును గురించి కోర్టువారు ఆలోచించవలెను. చట్టబద్ధమైన ప్రభుత్వము (మద్రాసు రాష్ట్ర)ము నకు కాంగ్రెసు ప్రభుత్వము)పట్ల ద్వేషభావము లను ప్రజలలో నేను పురికొల్పలేదు; అటులచేయు టకు ప్రయత్నించనూలేదు. నేను తెల్పినభావ ములు, వుద్దేశములు కాంగ్రెసుక్రమమునకు వ్యతిరేక మైనవికావు. అనేకసంవత్సరాలుగ నేను కాంగ్రె సు సభ్యుడను. బొంబాయిలో జిల్లాకాంగ్రెసు కమిటీయందు బాధ్యతగల పదవికలిగియున్నాను. కాంగ్రెసుక్రమమగు అహింసాతత్వమునందు నాకు దృఢమైననమ్మకము కలదు. అదియే నాతత్వము."

ముద్దాయి స్టేటుమెంటు పూర్తి అయినపిమ్మట ముద్దాయివకీలు తీరుమలరావు వెంకటశివరామయ్య గారు డిఫెన్సుసాక్షులు ఎటులనుండు విషయమును గురించి ఆసెసరులకు తెలిపిరి. 124 ఏ సెక్షనుక్రింద కేసుపెట్టుటకు సి. ఆర్. పి. సి. 166 సెక్షను ప్రకారము ప్రభుత్వఅనుమతి పొందబడలేదనియు, కంప్లెయింటు ముద్దాయి చట్టప్రకారము యేర్పడిన ప్రభుత్వము (కాంగ్రెసుప్రభుత్వము) పట్ల ద్వేష మును పురికొల్పుటకు ప్రయత్నించెనని చెప్పబడి యున్నది, ముద్దాయి తెల్పినాడని చెప్పేభావాలు ఫలాని వుద్దేశముతో చెప్పబడినవని ఋజువు చేయ బడనపుడు, ముద్దాయి ఆనేరము చేయుటకు సంకల్పముకలదని చెప్పుటకు ఆధారముచాలదు. ప్రభుత్వ దృక్పథమును విమర్శించుచు వుపన్య సించుటే ముద్దాయివుద్దేశముకాదనియు, కాంగ్రె సు సోషలిజమునుగూర్చి వుపన్యసించుచు దేశము తిరుగడంలో తనకుతోచిన విషయములనుగురించి మాట్లాడుచుండెననియు ఆదేవిధముగ సెప్టెంబరు 8 తేదిన వెంకటగిరిలో ఉపన్యసించెననిరి. గత భారతీయ చరిత్రాంశమునుంచి వుదాహరణ ముగ అల్లూరి శీతారామరాజునుగురించి చెప్ప డంలో ముద్దాయి వుద్దేశమేమన అప్పుడు జరిగినటు వంటి తిరుగుబాటువంటిది మరల జరుగకుండు నటుల [illegible] హెచ్చరించుటయే. ముద్దాయి [illegible] సాత్రుడు. అతను యిచ్చిన ఉపన్యాసమును తునకలు తునకలుగా ప్రత్యేకముగ ఆలోచించినచో అతనిభావాలు స్పష్టపడవుగాని, అట్లుగాక ఉపన్యాసమొత్తము మీద అభిప్రాయమునే అసెసర్లు ఆలోచించ వలెననిరి.

---

గోపాలురెడ్డిగారు.

శ్రీ గోపాలురెడ్డిగారు తే 8 ది నెల్లూరుకు విజయం చేస్తారు.

---

## నెల్లూరు జమీన్ రైతు మహాసభ.

నెల్లూరుతాలూకా జమీన్ రైతు మహాసభ జరుపుటకు, ఆహ్వానసంఘము ఏర్పాటు చేయుచు న్నాము. తే 9—11—37 ది సాయంత్రం 3 గం॥కు ఒంగోలు కోర్టువద్ద కాంగ్రెసు ఆఫీసులో జమీన్ రైతుల సమావేశ మగును.

ప్రస్తుతం జమీన్ రైతు సమస్యపై విచారణ జరుగుచున్న యీసమయంలో యిట్టి సమావేశం అవసరం.

గాన రైతులు పెద్దలు, అభిమానులు విచ్చేయ కోరుచున్నాము.

నాగినేని వెంకయ్య.
మైనవరపు లక్ష్మీనారాయణయ్య.

---

నెల్లూరుజిల్లా

## రాజకీయ మహాసభ.

పై రాజకీయ మహాసభ 7 తేది ఉదయం 7 గం॥కు నెల్లూరు పురమందిరమున జరుగును.

అధ్యక్షులు:- కామ్రేడ్,
ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు.
సభాప్రారంభకులు:- కామ్రేడ్,
జయప్రకాశ నారాయణగారు.

ఎల్లరు విచ్చేయవలెను.

ముత్తరాజు గోపాలరావు,
మన్నేపల్లి హనుమంతరావు,
సెక్రటరీలు.

---

నెల్లూరుమండల చతుర్థ

## యువజన మహాసభ.

7 తేది ఉదయం 8.45 గంటలకు నెల్లూరు పురమందిరమున జరుగును.

అధ్యక్షులు:- కామ్రేడ్,
కే. యల్. నారాయణరావుగారు.
సభాప్రారంభకులు:- కామ్రేడ్,
అన్నాప్రగడ కామేశ్వరరావుగారు.

రావి ఆదిశేషయ్య,
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

---

## మారుటోరియ ఫలితం.

ఒక రైతు కొంపకూలింది.

తునిఎస్టేటుయిలాకా తేటగుంట గూటూరు శాతమ్మ చాలామంచివాడు. అమాయకుడు. లోకులకు చాలాఋణపడి 10 సం॥ లుగా తిండికి కూడా ఉంచుకోకుండా పండిన ధాన్యమంతా ఋణస్థులకు కొట్టిపెట్టి తాను మహాబాధ పడు చుండినాడు.

ఋణవిరామచట్టం ప్రచురించి ఆపినందున అందరుఋణదాతలు ఒకేమారు దావాలేసి పైర్లు జప్తీచేసి గగ్గోలుపెట్టినారు.

రైతుకొంప కూలిపోయింది. యేమీతోచక తిండిగూడాలేక అఘోరావుంలోనున్నాడు. ఎన్ని కొంపలు యిగాలాకూలినవో!

పి. తిరుమలాచార్యులు.

---

కాంగ్రెసు

## జమీందారీ విచారణ సంఘం.

శ్రీరామకృష్ణ రాజుగారి ... గారికి అకస్మాత్తుగా జబ్బుచేసినందున 6-11-37 నుండి 8-11-37 వరకు జేసుకొన్న పుత్తూరు తిరుత్తని, కాళహస్తి, వెంకటగిరి ప్రోగ్రాం రద్దుచేయబడినది.

---

## జమీందారీ ప్రదేశాలలోని స్థితిగతులనుగూర్చి విచారణ.

8 వ పేజికొరవ

8. మీ అభిప్రాయము ప్రకారం జమీందారులు రైతులు అనే ఉభయపక్షాలంగాని, కోర్టులు గాని, జలాశయములను సరియైన స్థితిలోనుంచాలంటే ఏమూలాలవలంబించాలి? జమీందారు లవసరమయిన చర్య జలాశయాలవిషయంలో తీసికొనప్పుడు రాష్ట్రప్రభుత్వాలే ఈమరమ్మతులు చేయించి సరియైన స్థితిలో జలాశయాలిని ఉంచేహక్కు సదరు ప్రభుత్వానికి ఉండవలెనంటారా? ఈహక్కును ప్రభుత్వమువారు పార్టీల దరఖాస్తుపైన చలాయించాలా? లేక తమంతటతామే చర్య పుచ్చుకొనేటట్లుండాలా?

9 రైతు వారీగ్రామాలలోవలెనే జమీందారీగ్రామములకు కూడా సాలుసరి జమాబందీ ఉండవలెనా?

[జమాబందీ అనగా రైతులకు ఒక పరిపాలనలో జరిగే ఇబ్బందులు అక్రమాలను గూర్చి అధికారులతో తెలుపుకొనుటకును, అధికారులు రైతుల పరిస్థితులు తెలిసికొనుటకును గల అవకాశము.]

10. రైతులక్రింద కౌలుదార్లకు (Under tenants) (1) పట్టాదారుతోనున్న (2) జమీందారుతోనున్న, వుండవలసిన లా ప్రకారమయిన హోదా ఎట్లుండాలి?

11. ఎ. రివిన్యూబోర్డు (ఇప్పటివలెనే) ఎ. లా. చట్టము క్రిందవచ్చే తగాదాలలో అప్పీలు పట్టునట్టిగాని, రివిజను చేయునట్టిగాని ఆఖరు అధికారవర్గముగా ఉండాలా? లేక ఇందునుగూర్చి ప్రత్యేక న్యాయస్థానం నిర్మాణంకావాలా?

(బి) జమీందార్లకు రైతులకు మధ్యకలిగే వివాదాలలో రివిన్యూబోర్డులా, సివిలుకోర్టులా సదరు దావాలను చర్యలను విచారించవలసినది? లేక ఇందునుగూర్చి ప్రత్యేకపుకోర్టు కావలెనా?

(అనగా సంచారన్యాయస్థానాలు మొదలైనవాటినిగూర్చి ఈప్రశ్నక్రింద సమాధానం తెలుపవచ్చును.)

12. (ఎ) రైతులు అధికారంలేకుండా భూమిని ఆక్రమించుకొన్నప్పుడు జమీందారునకు ఎట్టిపరిహారముండవలెను.

(బి) జమీందారు కోడి. పోతప్ప, కట్టుబడి ఈనాందారులవల్లనుండి వసూలుచేయుటను గురించి ప్రస్తుతమున్న "లా" ను సవరణ చేయవలెనా?

(ఈకట్టుబడి రేట్లు ఇప్పుడెల్లా ఉన్నవియు, వాటిని సవరణ చేయవలసిన ఆవశ్యకతను గూర్చియు కూడ తెలుపవచ్చును.)

### అదనంగా నివేదికలో చేర్చవలసిన సమాధానాలు.

ప్రభుత్వ కమిటీవారు, తమరు తెలిపిన పైన ఉదాహరింపబడిన ప్రశ్నలను గూర్చియేకాక వుభయపక్షాలూ ప్రస్తుత విచారణకును, తమతమ హక్కులు, క్షేమమునకు అవసరమున్న, ఆయా విషయాలనుగూర్చి కూడా సూచనలు చేయుచున్నారు. కనుక కమిటీవారు వదలివేసిన పట్టా ట్రాన్సుఫర్లు, కిస్తీదనాలు చేయుకాలమునుగూర్చి, సూచించండి. "స్వంతసేరీలు" (తాము వ్యవసాయము యెన్నడునుచేయని కొన్నిభూములపైన 'రైతీభూమి' కంటె కూడా అధికంగా పన్నువిధించి, రైతును ఇష్టమువచ్చినట్టు తొలగించుట) "పాతబంజరులు" (Old waste) అనే పద్దులక్రింద యేర్పడిన భూములవిషయంలో రైతులకు కలిగే అక్రమములు, జమీందారీ లంకల రైతులకు గల ప్రత్యేకపుఇబ్బందులను, గూర్చికూడ తెలుపండి. ఇవిఅన్నియు ఎ. లా. చట్టమునకు ప్రత్యక్షముగా సంబంధించినవే గనుక రైతులు తమఅభిప్రాయములను, సంజాయిషీని తెలుపవలెను. లోకలు సెస్సులు యెట్లు చెల్లుబడిఅగుచున్నదియు, అందుగూర్చి రైతు జమీందారులమధ్య ఒడంబడికలనుగూర్చియు తెలుపుడు. మరియు జమీందారులకు రైతులకుమధ్య ఎస్టేటులాయందు చట్టము వచ్చినపిమ్మట వివాదములు హెచ్చై కోర్టులకు పని హెచ్చైనది. వివాదములు తగ్గుటకును వ్యవసాయముచేయు రైతు గ్రామంనుంచి కదలకుండా న్యాయనిర్ణయములను పొందుటకున్న, ఇందునుగూర్చి అయోగ్యస్టాంపు డ్యూటీ వగైరా తగులుబడులు తగ్గుటకున్న, రైతులు తమసంఘాల ద్వారా వ్యవహరించు అవకాశముండునట్లున్న, జమీందార్లకు గ్రామక్షేమంపట్ల బాధ్యత [పెర్మనెంటు సెటిల్మెంటు, సన్నదులలో ఈబాధ్యత అంగీకరించబడినది] చట్టబద్ధముగా నిర్వహించుట కున్న, రైతులపక్షమున సూచనలు చేయవచ్చును.

ప్రతిజమీందారీ పరిపాలనతో ఆరైతుసంఘ ప్రతినిధులకు సంబంధముండవలెనని తలచు వారు వారి సూచనలుకూడ చేయవచ్చును.

గమనిక:—ప్రతిప్రశ్నకు మొదట సమాధానం వ్రాయండి. దానిక్రింద "సాక్ష్యం" అని వ్రాసి ఆ సమాధానమును బలపరచే మీ జమీందారీలోని అనుభవములు, పట్టాలు, కోర్టుజడ్జిమెంటులు, తదితర రికార్డు, నిదర్శనాలను క్లుప్తంగా ఉదహరించి తెలుపండి. ప్రభుత్వకమిటీ యెదుట సాక్ష్యంలో మీజిల్లా, లేక జమీందారీ, తరపున యేర్పడేసాక్షి సదరు సాక్ష్యాన్ని ఇంకావిస్తరించి చెప్పవచ్చును. ఋజువు, నిదర్శనం, అనుభవములకు యీ మూడింటికీగాని, యేదో ఒకదానికిగాని కట్టుబడని అంశాలు నివేదించిన లాభంలేదని గుర్తించవలెను. నివేదికలలో అసలువిషయాలు మరచిపోయి వ్రాస్తే కావలసిన పాయింట్లు మరుగుపడును.

ఈప్రకారం తయారుచేయబడిన నివేదికలు, వ్యక్తులుగాని, సంఘముగాని, సంతకము చేసి, 2 కు తక్కువగాని కాపీలతో- మొత్తం 3 - ఈకార్యాలయానికి పంపుకోవలెను. వీలయితే ఒకఇంగ్లీషు తర్జుమా కూడా పంపండి. ప్రభుత్వ కమిటీవారు నివేదిక ఒక్కొంటికి 11 కాపీలు పంపించ సూచనప్రాయముగా కోరిరి. వ్యవధి తక్కువగానున్నది సాధ్యపడిన అట్లుచేయవచ్చును. కాని ఈ కాపీలువ్రాస్తూ కాలయాపన చేయనవసరములేదు, రైతుల ఆలస్యంవలన విచారణ ఆలస్య మయినదనేమాట రాకుండుగాక.

కె. మం. శర్మ,
కార్యదర్శి

# జమీందారీ ప్రదేశాలలోని స్థితిగతులనుగూర్చి విచారణ.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిచే నియమింపబడిన జమీందారీ రైతు ఉపసంఘమువారి ప్రకటన.

——[•]——

డి. 10-9-37 తేదీని మదరాసు ప్రభుత్వమువారు చేసిన ఉపపాదన పై శాసనసభ్యమువారు అసెంబ్లీనుండి 6 గురు, కౌన్సిలు నుండి 3 గురు, మొత్తం 9 గురు గల ఒక సంఘము యేర్పాటు చేసిరి. వారి కార్యదర్శిగారు 1937 సంవత్సరం డిశెంబరులోగా, నివేదికలు పంపకోరుచు, సదరు నివేదికలో పొందుపరచవలసిన అంశాలనుగూర్చి ఒక ప్రశ్నావళిని డి. 5-10-37 తేదీన జారీచేసిరి. ఈ ప్రశ్నావళి ప్రకారం నివేదికలు తమకు చేరి పిమ్మట సాక్ష్యవిచారణనుగూర్చి యోచించెదమని తెలిపిరి. సదరు ప్రశ్నావళిలోని ప్రశ్నలకేగాక శాసనసభ తీర్మానాంశములకు లోబడి జమీందారీ రైతులసమస్యను గూర్చి సమగ్రవిచారణ కవసరమయ్యే ఇతరేతర విషయములను గూర్చికూడ నివేదికలో తెలుపవచ్చునని. శాసనసభతీర్మాన మిటులున్నది. "ఇతర విషయములతోపాటు ముఖ్యముగ ఈ క్రిందివిషయముల గూర్చి నివేదింపవలెననియు ఈ సభవారు కోరుచున్నారు. (1) భూస్వామికిని రైతులకును గల న్యాయశాస్త్రసంబంధములు (2) శిస్తులనూల్లు, రిమిషనులు, (3) సర్వే, హక్కులనిర్ధారణ (నీటిహక్కులతో సహా), న్యాయమగు శిస్తునిర్ణయము (4) శిస్తులుగాక అదనముగా రైతులనుండి వసూలు చేయబడు ఇతర పన్నులు (5) గ్రామముల పరిసరములగల ప్రకృతిసిద్ధములు వస్తుసముదాయములు గ్రామస్థు లెంతవరకు స్వంతముగను, వ్యవసాయమునకును, ఉపయోగించు కొనవచ్చును. (6) ఇరిగేషను వర్కుల సంరక్షణ".

దీనినిబట్టి జమీందారులకును రైతులకును గల యావత్తు సంబంధములు పరిశోధించి పరిస్థితులు సంపూర్ణముగా విచారించి, ఇందునుగూర్చి ఇప్పుడున్న 'లా' యావత్తు శాస్త్రసిద్ధముగాను, సంఘపు ఆహారోత్పత్తి కరుడైన కర్షకుని అభ్యుదయ పరంగాను, పునఃప్రతిష్ఠితం చేయడానికి చాల అవకాశములు కల్గినవి.

అసలు తీర్మానముయొక్క వైశాల్యతను దృష్టిలో పెట్టుకొని సదరు ప్రశ్నావళిలోని ప్రశ్నలు స్పష్టంగా అర్థచేసుకోవడానికిన్ని. ప్రశ్నావళిలోలేని విచారణీయములైన క్రొత్తాంశాలు రైతులకు జ్ఞాపకం చేయడానికిన్ని ఈ పత్రాన్ని ప్రచురించడమైనది. ప్రభుత్వ ప్రశ్నావళిని ఈ పత్రముయొక్క సహాయంతో అర్థంచేసుకొని తమతమ ప్రాంత జమీందారీలలోని అనుభవాలను బట్టి సప్రమాణమైన సమాధానాలతో నివేదికలను, కాంగ్రెసు సంఘాలు; రైతు సంఘాలు కలిసి తయారుచేసి ఈ కార్యాలయానికి సాధ్యమైనంతవరకు డి. 20-11-37 తేదిలోగా పంపకోరుతాము. జిల్లా కాంగ్రెసు, రైతుసంఘపు, ఉద్యోగులు, అనుభవజ్ఞులు, తమ జిల్లాలోని ముఖ్యజమీందారీల లోని రైతులను, లేక ముఖ్యులను, సమావేశపరచి ఒక్కొక్క ముఖ్యజమీందారీకి ఒక్కటి చొప్పున ఈ నివేదికలు తయారుచేసి, వాటిని ఒక కుదిగా మాకు పంపకోరెదము. సదరు జిల్లాలోని చిన్న జమీందారీలను గూర్చికూడ నివేదికలు వేరుగా తయారుచేయవలెను. అది కష్టమైతే చిన్న జమీందారీలకు ఒక్కనివేదికను తయారుచేస్తూ అందులోనే ప్రత్యేక ఇబ్బందులు, పరిస్థితులు ప్రత్యేకంగా తెలుపవలెను. ఆంధ్రరాష్ట్రంలోనుండి వచ్చే ప్రతినివేదికయు ఈ కార్యాలయం ద్వారానే ప్రభుత్వమునకు చేరుట శ్రేయస్కరమని వేరుగా చెప్పనక్కరలేదు ఇది బాగా గమనించ కోరెదము.

ఈ ప్రశ్నావళి పూర్తిచేయు వారిపై చాలబాధ్యతగలదు. తమ కర్థముకాని, విషయములు, తమ జిల్లాకాంగ్రెసు, రైతు, సంఘోద్యోగుల, అనుభవజ్ఞుల, న్యాయవాదుల, వలనగాని ఈ కార్యాలయమువలనగాని స్వయంగాను, టపాద్వారాను, తెలుసుకొని మరీ సమాధానములు వ్రాయవలెను. ఈ కార్యాలయంవారు టపాద్వారాను, స్వయంగాను, ఆయా జమీందారీలలోని రయితులకు, సమాధానములు తయారుచేసుకొనుటలో న్యాయమైన సలహా, సహాయమును చేయుటకు సంసిద్ధులు. నివేదికలు అనవసరవిషయాలతో నింపకండి. అవసర విషయాలను మరువకండి. ముందు ప్రభుత్వ కమిటీయెదుట మీ ప్రతినిధులు యివ్వబోయే వాఙ్మూల సత్యాలకు ఆధారముగా ఇవి ఉండవలెను.

## నివేదికలు తయారుచేయువారు తప్పనిసరిగా యివ్వవలసిన సంజాయిషీ.

ప్రతిజమీందారీలోను గల శిస్తురేట్లు, అవి అట్టివిగా పిమ్మట యెప్పుడు యేరీతిగా హెచ్చించినది, ఆ రేటీతి సరిహద్దు రైత్వారీగ్రామరేట్లు, శిస్తురెమిషనుల ఆచారము-అవసరము, జలాశయములు వానిక్రింద సాగుపరిమితి- వానిస్థితి, అడవులు- కంచెలలో (వాటి పరిమితి) ఇబ్బందులు, సాముదాయకభూములను జమీందారులు ఆక్రమించిన సందర్భములు వీనినిగూర్చి గల పూర్తివివరములు ఆయాప్రశ్నలకు సమాధానం క్రిందగాని లేక చివర ప్రత్యేక పేరానుపెట్టిగాని తప్పక వ్రాయవలెను. నివేదిక ప్రారంభించునప్పుడు జమీందారీపేరు, తాలూకా, జిల్లా అందలి గ్రామాలు, జమీందారునకు చెల్లే శిస్తుమొత్తం, గవర్నమెంటుకు చెల్లేపేష్కషు తెలుపవలెను.

కార్యాలయము:-
కొవ్వూరు,
ప॥ గోదావరిజిల్లా.
29—10—37

ఇట్లు,

1. డాక్టరు పట్టాభి సీతారామయ్య, (అధ్యక్షుడు)
2. ప్రొఫెసరు. యన్. జి. రంగా, ఎమ్. ఎల్. ఏ.
3. గొట్టిపాటి బ్రహ్మయ్య
4. ఆర్. బి. రామకృష్ణరాజు, ఎం. యల్. ఏ.
5. నెల్లూరు వెంకట్రామానాయుడు, (జమీన్ రైతు పత్రికాధిపతి)
6. ఇ. సీతారామారావు,
7. వేమవరపు రామదాసుపంతులు, (స్టేటు కౌన్సిలు సభ్యులు)
8. రెబ్బాప్రగడ మందేశ్వరశర్మ, (కార్యదర్శి) ఉపసంఘం.

---

## ప్రశ్నావళి.

మ.రా:—బ్రాకెటులో లేని ప్రశ్నకు సమాధానం వ్రాసి దానిక్రింద సాహ్యంగా బల పరచే బ్రాకెటులోని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.

1. మీ అభిప్రాయప్రకారం భూస్వామ్యము ఎవరిది? అనగా జమీందారులదా లేక రైతులదా? భూమి పైభాగమునకుగాని (లోపలభాగమునకుగాని) జమీందారునకును రైతునకును ఎట్టి సంబంధములు గలవు?

2. (ఎ) సబబున్ను, న్యాయమున్ను అయిన శిస్తు అంటే ఏమిటి?

(బి) సబబున్న, న్యాయమున్న అయిన శిస్తు నిర్ణయించడంలో యోచించవలసిన విషయాలేమిటి?

(అనగా రెవె. లా. చట్టము రాకపూర్వము జమీందారులు విధించిన శిస్తులు సబబైనవని మీ యభిప్రాయమా? సబబైనవి కాకపోతే ఏకారణముచేత అవి సబబు అయినవి కావంటారు? అట్టిపూర్వము విధింపబడిన మీ జమీందారీలో శిస్తులు భూసారము, నీటివసతులు, గింజలధరలు, రైతుల ఆర్థికస్థితి మొదలైన కారణాలనుబట్టి విధించబడినవా లేక భూమిలోనుంచి తొలగిస్తామనే బెదిరింపువల్ల నిర్ణయింపబడినవా? (అనిర్ణయముకూడ భూమిలోనేనే పైరుల బట్టియు, భూమిని దున్నే రైతుయొక్క అజ్ఞానము, అసమర్థత మొత్తదనాన్నిబట్టియు విధింపబడిన స్థలములలో అసంజాయిషీకూడా యివ్వవచ్చును ఆలా నిర్ణయించబడినవి అట్ట వచ్చినతర్వాత ఆఫీసర్ల ద్వారాను, ఎప్పుడెప్పుడు ఏయే విధండా ఎంతెంతకు విధించబడ్డాయి.)

(సి) శాసనబద్ధమైన శిస్తు రిమిషను యేర్పాట్లు ఉండవలెనా? అవి ఏసూత్రములపైన ఉండాలి?

(డి) శిస్తుయొక్క రేటుగాని పాలుగాని యెంత ఉండవలెనో ప్రతిజమీందారీలోను స్థిరంగా ఇప్పుడే నిర్ణయించాలని మీ అభిప్రాయమా? లేక న్యాయమున్న సబబున్న అయిన శిస్తుఅంటే యెల్లాఉండాలో సూత్రాలు నిర్ణయించి దానిప్రకారం రేటు లేక వాటా (గింజలరూపకమైన శిస్తు ఉన్నచోట) అనేది ఆయా జమీందారీలలో, అవసరం వచ్చినప్పుడల్లా, నిర్ణయించే అధికారం ఉద్యోగికిగాని కోర్టుకుగాని ఇవ్వమంటారా?

(ఇ) రాష్ట్రప్రభుత్వంవారు ఏ జమీందారీలోనైనా న్యాయవిరుద్ధమైన శిస్తులుగలవని కనిపెట్టినప్పుడు మామూలు పరిపాలనా ధర్మంగా తమంతటతామే తమ సెటిల్‌మెంటు ఆఫీసరు ద్వారా, సవరణమార్పు, లేక తగ్గింపుచేయించే "రివ్యూ" అధికారం ఉంచుకోవడం అవసరమా?

3. (ఎ) ప్రస్తుతం జమీందార్లకు ఎ. లా. చట్టముక్రింద శిస్తు వసూలుచేయుటలో గల (జప్తుమొదలైన) హక్కులలో మార్పుకోరుతారా?

(బి) ఆలాకోరితే ఏ పద్ధతులు మీరు సూచిస్తారు?

(సి) పన్ను వసూలుచేయుటలోను, భూమి అమ్మించుటలోను ప్రస్తుతమున్న విధానం సులువుగాను తక్కువఖర్చుకలదిగాను ఉండాలంటే మీరు సూచించే పద్ధతు లేమిటి?

(ఈప్రశ్నలో (ఎ) భాగముక్రింద శిస్తువసూలుచేసే హక్కును జమీందారునుండి తప్పించి గ్రామంలో ఇతరేతర ఉద్యోగులు, సంస్థలకు మార్చమని అడగడానికి అవకాశమున్నది.)

4. (ఎ) రైతులకు నీటిసప్లైని పొందుటకుగల హక్కు భూమియొక్క పల్లపుసాగుతో పుట్టిన స్వతఃసిద్ధమైన హక్కా? లేక జమీందార్లకును రైతులకును ఒడంబడికవలన పుట్టినదా?

(ఇది న్యాయశాస్త్రసంబంధమైన విషయం. ఇందునుగూర్చి మీ అభిప్రాయంకంటె మీ జమీందారీలోగల ఆచారములు, రికార్డులు యేలా ఉన్నవో తెలుపుట ముఖ్యం.)

(బి) జమీందారునకు జలాశయములమీద రైతుకంటె అధికమైన హక్కులు ఏమైనాకలవా? ఉంటే వాటిస్వభావముగాని పరిమితిగాని ఎట్టిది?

5. (ఎ) అన్ని జమీందారీలు విధిగా సర్వే కావలెనని యీ హక్కుల రికార్డు కావలెననియు తలుస్తారా?

(బి) ఆలా జరుగవలెనంటే జమీందారులు రైతులు సదరు ఖర్చును ఏవాటాలలో భరించాలి?

6. శిస్తుకాక అధనంగా ఆదాయాన్ని "మామూలు" అను పేరుతోగాని ఏతదితర పేరుతోగాని రైతువల్ల జమీందారు రాబట్టగలడా?

(అభిప్రాయంతోపాటు తమ జమీందారీలో ప్రస్తుతం అలా[illegible] వుంటే తెలుపండి.)

7. పశువులమేత, ఆకులఎరువు, వ్యవసాయపు పనిముట్లకు కావలసిన కలప మొదలైన వాటికి జమీందారీలలో ఉండే అడవులు, బీళ్లు మొదలైనవి ఉపయోగించుకొనుటకు రైతునకు వ్యవసాయపు హక్కులుకలవా? అటువంటి ఉచితంగా ఉపయోగము చేసికొనుట అనేది వ్యవసాయపు ధర్మంలోనే ఇమిడియున్న హక్కనితలుస్తారా? కొండ, అడవి, పోరంబోకులు, సాముదాయకపు భూములు, పుంత లేక డొంకలు, మొదలైనవాటిలో జమీందార్లకు రైతులకు ఉండే హక్కు లెటువంటివి.

[మ.రా:—ఈప్రశ్నకు మీమీజమీందారీలలోని రైతులఅనుభవాలు, అవసరాలను బట్టి సమాధానమివ్వండి.]

(దీనికొరకు 7-వ పేజిలో చూడుడు.)

మారటోరియం వారం.

## రైతు సేవకులకు రైతులకు హెచ్చరిక.

మారటోరియం వారం నవంబరు 1 తేదీ నుండి 7 వ తేదీవరకు గ్రామగ్రామాన రైతులు, కూలీల సభలు జరిపి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమువారు సూచించిన సవరణలు చేయవలసినదిగా తీర్మానా లుచేసి ప్రధానమంత్రిగారికి పంపవలెను. యువకులు, కాంగ్రెసువారు, సామ్యవాదులు, రైతు సంఘాలతో సహకారముచేసి ఆంధ్రరాష్ట్రమంతట మారటోరియము వారము జయప్రదముగా జరుగునటుల సహాయపడవలెను.

ఒక్కొక్క రైతుక్షేమాభిలాషి ఆ వారమంతయు రోజుకు కనీసము మూడు నాలుగు గ్రామాలలో సభలు జరిపి తీర్మానములను మద్రాసు ప్రభుత్వమునకు పంపవలెను. సభల తీర్మానముల రిపోర్టు రాష్ట్ర రైతుసంఘ ఆఫీసుకు, పత్రికలకు పంపవలెను.

28 వ తేది ఆంధ్రపత్రిక ప్రధాన వ్యాసమున సూచించినవిధాన రైతుక్షేమాభిలాషు లందరు గ్రామ, గ్రామాన వ్యవసాయదారుల ఋణభారము తక్కువారణోపాయము సూచించుచు ఆస్థి విలువ, సాంవత్సరిక ఆదాయము లెఖలతోసహా దీనితోపాటు ప్రకటింపబడుచున్న ఫారమును పూర్తిచేసి రాష్ట్రసంఘ ఆఫీసునకు తెలియచేయవలయును.

పూరూరా సభలు జరిపి రైతుల ఇక్కట్లను ప్రతిధ్వనింపచేసి రాబోవు శాసనసభా సమావేశములో రైతుల, కూలీల, ఋణ విమోచనకు అనుకూలమైనట్లు ఋణవిరామ పరిష్కారచట్టములు కావింపబడుటకు తగిన ఆందోళన ప్రజాభిప్రాయము వెల్లడిఅగునటుల చేయవలయును.

కొ॥ సత్యనారాయణమూర్తి,
అధ్యక్షులు.
చ॥ వాసుదేవరావు,
ప్రధానకార్యదర్శి.

| | |
|---|---|
| గ్రామము. | |
| జిల్లా. | |
| [illegible] | |
| [illegible] | |
| ఋణము. | |
| [illegible] | |

గ్రామస్థుల ఋణవిచారణ
గ్రామములోని వ్యవసాయదారుల ఋణ వివరము.

## ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు జమీందారీ రైతు ఉపసంఘము.

1 వ ప్రచురణము.

రైతులకు హెచ్చరిక.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు జమీందారీల విచారణోప సంఘ సదరు ఉపసంఘ కార్యాలయమును, ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతుసంఘ కార్యాలయమును కొవ్వూరులో 29-10-37 తేదీనుండి స్థిరముగా నడుపబడుచున్నవి. ప్రభుత్వం ప్రచురించిన ప్రశ్నావళిలోగా అర్థం కావడానికిన్నీ, సదరు ప్రశ్నావళిలో లేని సంగతులుకూడా సూచించుటకున్ను ఒక ప్రచురాన్ని తక్షణమే అచ్చువేయించి తమప్రాంతాలికి పంపిస్తున్నాము. కనుక ప్రతిజమీందారీలోను, జిల్లాలోను, రైతుసంఘాలవారు, రైతులు, వెంటనే మేల్కొని ఆప్రకారం సప్రమాణమైన సంజాయిషీలను తయారుచేసి నవంబరు 20 తేదీలోపుగా యీ కార్యాలయమునకు పంపించ కోరుచున్నాము. ప్రభుత్వకమిటీ వచ్చుటకుముందుగా యీ కమిటీవారు స్వయముగా పరిస్థితులు తెలిసికొనుటకు ఆంధ్రదేశములోని ఎనిమిది జమీందారీ జిల్లాలలోను సంచారముచేసెదరు. అందుకుగాను ముందుగా 5, 6 తేదీలలో చిత్తూరుజిల్లాలో సంచారమును ప్రారంభించెదరు. 20 తేదీలోపుగా యీసంచారమును ముగించవలసియున్నది. కావున తదితర జిల్లాలవారుకూడ తమజిల్లాలోని జమీందారీ రైతుప్రముఖులను, ప్రచారకులను, ఒకచోట సమావేశముచేయుట, జిల్లాకు ఒకరోజు మించకుండా కమిటీవారి సంచార కార్యక్రమము ఏర్పాటుచేయుట జరిగించవలెనని ఆయా జిల్లాలలోని రైతుసంఘములను, కాంగ్రెసు సంఘములను కోరుచున్నాము. ఈజమీందారీల విచారణ ఫలితంగా తేలే రిపోర్టును బట్టి ఎస్టేటులాండు ఆక్టు సవరణబిల్లు మార్చిలోగా శాసనసభలో ప్రవేశముకావలెనని కోరుచున్నాము. కనుక రైతులలోటువలన యీవిచారణ ఆలస్యమైనదని చెప్పే అవకాశం కలుగకేయకుండా డిశెంబరుకు మనయావత్తు సంజాయిషీ, వాదము, ప్రభుత్వమునకుచేరి తీరవలెను. కాన రైతుసోదరులు, కాంగ్రెసుసంఘములు రైతుసేవా ధర్మములో కెల్ల పరమపవిత్రమైన జమీందారీ రైతుసేవా పూర్వకమైన యీధర్మాన్ని అతిచురుకుగా దీక్షతో నిర్వహించ కోరుచున్నాము. యీవిషయములో కలిగే సందేహములుగాని తదితర సలహాలుగాని కావలసినవారు యీకార్యాలయమునకు తెలిపిన, తిరుగుటపాలో సమాధానం బడయగలరని మనవి.

రె. మందేశ్వరశర్మ
కార్యదర్శి, కొవ్వూరు

బ్యాంకులలో ఎంత?
సహకార సంఘములలో ఎంత?
గద్దీ వ్యాపారస్థులు మార్వాడీ షావుకారులవద్ద ఎంత?
ల్యాండ్ మార్టుగేజి బ్యాంకుకు యెంత?
రైతులలో వారి మధ్య ఋణమెంత?

ఈ దావా లకు పై చెప్పిన గ్రామమునకు యిద్దరు పెద్దరైతులు, ఇద్దరు 15 య. లోబడిన చిన్నరైతుల, కౌలుదారుల, వ్యవసాయకూలీల, చెరుగు, పాలు అమ్ముకొని జీవించువారి వద్దను, కమ్మరిపని చేయువారి, మంగలి, చాకలి వృత్తులు చేయువారి ఋణములను కనుగొని పూర్తిచేయవలయును.

నకలు మందుల చూచి మోసపోకుడు
40 సం॥లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలము బాధనివార్యాలని.
అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము.
తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారదోలును, పొట్ట పోగొట్టును, బెణుకుల ఛేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.
అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.





ఏ రక్షణతో కూడిన పెట్టుబడియా
ది మీరు కోరుచున్నది!
జీవితము
అగ్ని
నీరు
ఇతర
ప్రమాదముల
భీమావ్యాపారము
నిర్వహింపబడును.
క్లెయిములు
ఏడు కోట్ల
రూపాయలకు
పైగాకలవు.
న్యూ ఇండియా
పాలిసీకంటె యెక్కువ భద్రప్రదమైన మంచి పెట్టుబడి విధానమేదియును లేదు.
ఆదర్శమైన మా ఆప్షన్ బెనిఫిట్ పాలిసీ
నిజముగా
ఆదర్శప్రాయమైన పెట్టుబడి విధానము.
ఈ పాలిసీప్రకారము రు 5000 ల పాలిసీ హోల్డరు, తనకుటుంబమునకు రు 15,070 ల విలువగల ఆస్తిని సహితము సమకూర్చ గలుగుచున్నాడు. సదరు ఐడియల్ ఆప్షన్ పాలిసి గురించిన కరపత్రములకు దయచేసి మాకు వ్రాసి తెప్పించుకొని చదువుడు.
న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,
4/5, ఫస్టులైన్ బీచి, : : మద్రాసు.

నెహ్రూ - ఆత్మకథ.
ముదిగంటి జగ్గన్న శాస్త్రిగారి అనువాదము.
ఖద్దరు బైండు
900 పేజీలు
5 ఫోటోలు
వెల రు 3-0-0.
వివరాలకు:-
సారథి,
జమీన్ రైతు,
నెల్లూరు.



గమనిక:- రు 3-2-0 లు మనియార్డరు చేసినచో పుస్తకము రిజిష్టరు పార్సిలుగా పంపబడును. జమీన్ రైతు ఏజంట్లు తిన్నచోట్ల ఖర్చులంతేక పంపబడును.

మదన కామేశ్వర లేహ్యాం
ఇది మిక్కిలి వీర్య వృద్ధిని, బలమును కలిగించుటలో యుత్తమ మయినది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టము, మొదలగు వాటిని ఖండించి, ధాతు వృద్ధిని కలిగించుటలో




అమోఘమయినది. 2 డబ్బీలు చాలును.
20 తులములు డబ్బీ రు 1-4-0.
వి. పి. 0-7-0 ఖర్చులు యధోచితం.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరవలి, నెల్లూరుజిల్లా.

# గాజులపెళ్లూరు రైతుల ఘోష

జమీందారీ యెంక్వయిరి కమిటీవారి విజ్ఞాపనము.

గాజులపెళ్లూరు ఎస్టేటు యిలాకా గాజుల పెళ్లూరు గ్రామంలో పెద్దచెరువు కొత్తచెరువు, బ్రాహ్మణకుంట, చంద్రకుంట, అను 4 చెరువులుమాత్రంవున్నవి. సదరు గ్రామం మాగాణిలకు చెరువులవల్ల పారుదల అగుచున్నవి. స. 4 చెరువులలో పెద్దచెరువుమాత్రం 8 తూములున్నా కలుజున్ను శిథిలమై అధ్వాన్నస్థితిలోవున్నవి. కట్ట మరమ్మతులేక నిండా శిథిలమైయున్నది. తక్కిన 3 చెరువులకు తూములుగాని కలుజులుగానిలేదు. వీటికిన్ని మరమ్మతులు లేవు. సదరు చెరువులకు గూడూరుమండలం దున ప్రతిసంవత్సరం వాగులు తెగగొట్టి నీర్లు పారించడములో అంతయు వాగులు అయిపోయి నిండా అధ్వాన్నముగా వుంటూవున్నది. యీప్రకారం వుండడములో యెస్టేటువారికి అర్జీలద్వారా తెలుపుకొనిన్ని, నేరుగా మనవిచేసుకొనిన్ని యెప్పుడో 100 సంవత్సరములనాడు చేసిన మరమ్మత్తుతప్ప యిప్పటివరకు చేయలేదు.

సదరు గ్రామం మాగాణిలో పూర్వము కాళహస్తి సంస్థానంవారివల్ల లెక్క పట్టాకాబడి వుండిన భూములకాండ్లు 110 వీటికి రేట్లు తరం 1 కి కాణి 1 కి రూ 8—12—0, 2 తరం కాణి 1కి రూ 2-13-0, 3 తరం కాణి 1 కి రూ 1-15-0 యీ 3 రేట్లుతోవున్నది. యిదిగాక తక్కిన కోరు మాగాణి భూములు 170 కాండ్లున్న స్న 1327 ఫసలీలో కాల్కరయ హెచ్చుధరలు పట్టి 1 కి రూ 100-0-0 రూ 120-0-0 యలు వెలలు ఆమ్మే కాలంలో మమ్ములను నిర్బంధపరచి కాణి 1 కి 1 తరం రూ 12-0-0, 2 తరం 10-0-0, 3 తరం రూ 9-0-0, 4 తరం రూ 6-0-0 యీవిధముగా సదరు కోరుభూములను 4 తరములుగా ఎస్టేటు వారు పట్టాబంది చేసినారు. యీభూములకు పైన్ల వారితీరకలు, తీర్వాజాస్తీలు నీటితీర్వాలు అని మావద్ద మరల హెచ్చుగా వసూలుచేయుచున్నారు. యీశిస్తులు అధనమని మేము భరించజాలక ఎస్టేటువారికి అర్జీలు యిచ్చుకొనిన్ని నేరుగా మనవిచేసికొనిన్ని మా మొరాలకించక మా మీద క్రిమినల్ కోర్టులలో సివిల్ కోర్టులలో కొన్నిదావాలు జరిపి మమ్ముల యీ దబ్బులేని కాలములో చెప్పరానంతటి కష్టములు పెట్టుచున్నారు.

సదరు గ్రామపొలమును యిప్పటికి సుమారు 16,17 సంవత్సరముల క్రిందట కంట్రాక్టు సర్వే పార్టీ కొలతలు కొల్పించినారు. మాకు అనాదిగా గొడకొలత వుండినది. ఆ కారణమువల్ల రేటు జాస్తి గురించిన్ని సర్వే కొలతను గురించిన్ని మేము ఒప్పబడలేదు. అదిమొదలు మేము ఒప్పబడక పట్టాముచ్చెలికాలు ఈ రేటివరకు మార్చుకోలేదు. మేము స్న 1344 ఫసలి వరకు పాత దిట్టము మేరకున్నూ పాతవిస్తీర్ణముల మేరకున్ను శిస్తులు చెల్లించుచున్నాము. సదరు గాజుల పెళ్లూరు ఎస్టేటు యిలాకా కరణములను యీవత్సరమందిని వెంకటగిరికి వారి ఆఫీసుకు పిలిపించి అనాదిగావుండగల పాతదిట్టములు వగైరా లెక్కలను యావత్తు వాపసు తీసుకొని పూర్వము 16, 17 సంవత్సరము లప్పుడు చేసివుండగల సర్వే లెక్కలను అములులోనికి తెచ్చి కరణములను అప్పటికే 1 నెల రోజులు నిల్పుకొని గడచిన స్న 1336 ఫసలీలో స్న 1343, 44, 45, 46 యీనాలుగు ఫసలీల సర్వే లెక్కలను కర్ణములు గుమాస్తాల ద్వారా వకేదపాగా తయారుచేయించి మామీద బాకీలుతీసి దావాలు జరిపించివున్నారు. పైకొత్త లెక్కలనుబట్టి సర్వేపట్టాలు తయారుచేయించి మ.రా.రా.శ్రీ చంద్రగిరి స్పెషల్ డిప్టీకలెక్టరు కోరవారి వద్ద రెంటు నోట్లు దాఖల్ చేసివున్నారు. గ్రామాలలో యెస్టేటునవుకర్లను పంపి పంటచెరుకులు, కంప, పేరుముట్టు సామానులను తెచ్చుకోనివ్వక మమ్ములను నిర్బంధనచేస్తున్నారు.

లేటు కాళహస్తి సంస్థానంవారివల్ల కంచెలను పట్టాపొంది యిప్పటివరకు మా అనుభవంలో వుండేగల పొలములోనికి మాపశువులను పోనివ్వక మమ్ములను నిర్బంధన చేస్తున్నారు. యిటువంటి అక్రమమైనపనులు జరుపుతూ గ్రామస్థులలో పార్టీలు కలుగజేసి యీబీద రైతులను నిండా కష్టపరుస్తున్నారు. యీకష్టదినములలో మేము యీవ్యవహారములకు డబ్బు సంపాదించలేక ఋణగ్రస్తులమై నిండా హీనస్థితికి వచ్చివున్నాము.

మా గ్రామానికి చుట్టుపక్కలయుండు గవర్నమెంటు గ్రామాదులు సంతవేలూరు పాదనవారిపాలెం వుగ్గుమూడి దామా సెల్లూరు, మగ్గిపల్లె యీ గ్రామాదుల రేట్లుతోపాటు మా గ్రామానికిన్ని ఏర్పాటుచేయవలయునని యీ కమిటీవారిని యీ బీద రైతులమైన మేము మిక్కిలి ప్రార్థించుచున్నాము.

—పెళ్లూరు గ్రామ రైతులు.

# కావలి తాలూకా గ్రామోద్యోగీయ మహాసభ.

24-10-37 న కావలి చిత్తరంజన్ హాలులో సమావేశమయ్యెను. సభాధ్యక్షులు. మ రా. రా. శ్రీ కావలి రెవిన్యూడివిజనల్ ఆఫీసరువారు, గ్రామోద్యోగీయ స్థితులనుగురించియు వారికర్తవ్యముల గురించియు ఉపన్యసించి, కార్యాంతరములచే వారు సభను విడిచిపోయినందున సంఘము యొక్క ప్రెసిడెంటువారి అధ్యక్షతక్రింద యీ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి.

(1) ప్రాచీన కాలమునందునుంచి అనగా ప్రభువులయొక్క ఎలుబడికి ముందునుండియు వంశపారంపర్య హక్కు గాయుండే గ్రామోద్యోగీయుల వంశపారంపర్యహక్కును స్థిరపరచుచూ వంశపారంపర్య హక్కు లేనటువంటి జిల్లాలవారికిన్ని వంశపారంపర్య హక్కు లేని అసిస్టాంటు కరణములకున్ను వంశపారంపర్య హక్కును స్థిరపరుపవలసినదిగా శ్రీ మద్రాస్ ప్రభుత్వమువారికి సిఫార్సు చేయవలసినదిగా కావలిడివిజనల్ డిప్టీ కలెక్టరువారిని కోరుచున్నట్లుగానున్న.

(2) గ్రామపంచాయితీలకు గ్రామోద్యోగీయులు యెక్స్ అఫిషియల్ మెంబర్లుగా వుండవలసినట్లు శ్రీ శ్రీ మద్రాసు ప్రభుత్వమువారిని కోరవలసినదిగానున్న.

కార్యనిర్వాహకవర్గపు విధ్యులు ఎన్నుకొనబడిరి. (1) శిఖాకుల మల్లారెడ్డిగారు కావలి ప్రెసిడెంటు. (2) కసవరాజు కోటేశ్వరరావుగారు. కావలి సెక్రటరి. (3) చిమట సుబ్రహ్మణ్యంగారు. పోలంపాడు వైస్ ప్రెసిడెంటు (4) సగ్రాజు రామకృష్ణయ్యగారు. జలదంకి సహాయకార్యదర్శి.

మారటోరియం బిల్లు.

# తూ॥ గోదావరిజిల్లా వ్యవసాయదార్ల విజ్ఞప్తి.

మద్రాసు ప్రభుత్వమువారికి తూర్పు గోదావరిజిల్లా గ్రామ వ్యవసాయదార్లు క్రిందివిధముగ అర్జీ పంపుకొనిరి.

23—9—1937 తారీఖు గెజిట్ లో "మద్రాస్ అగ్రికల్చరిస్ట్సు మారటోరియం ఆక్టు 1937" చిత్తుచట్టము ప్రకటింపబడినది. అబిల్లు రైతులు అందరికి రక్షణ యివ్వుటలేదు. బిల్లు ప్రకటించిన వెంటనే అమలులోనికి రాకపోవడముచే రైతులకు విశేషనష్టము, బాధలు కల్గుచున్నవి. జమీందారులు షావుకార్లు, కౌలుకట్టిన్ని వెయ్యి రేట్లు తొందరతో అనేకవిధముల బాధలు కలిగించి బాకీలు వసూలుచేసుకొనుచున్నారు. కాబట్టి యీదిగువ సూచింపబడిన సవరణలతో గూడిన బిల్లును వెంటనే ఎసెంబ్లి అత్యవసర సమావేశము గావించి శాసనబద్ధమొనర్చి ప్రకటించవలయును. త్వరలో ఆంధ్రరాష్ట్ర రైతు సంఘమువారి కనీసపుకోర్కెల ననుసరించి ఋణపరిష్కార చట్టమును చేయవలయును.

సవరణలు.

1. (ఎ) మద్రాసురాష్ట్రములో భూమివుండి అమ్ముకొనుహక్కుగల వ్యవసాయకులెల్లరికి, రైతువారీ ప్రాంతములలోని జమీందారీ ప్రదేశాలలోని కౌలుదార్లకు, వ్యవసాయపు కూలీలకు గ్రామాలలో నివసించుచు గృహపరిశ్రమలపై ఆధారపడువారికి రివాజుగా ఏర్పడియున్న పాంఛికశీలను గ్రామస్థులకు చేయుచున్న మంగలి, చాకలి, కుమ్మరి, వడ్రంగి, కమ్మరి మొదలగు వారికి భూములున్నను లేకపోయినను, యీబిల్లు వర్తింపవలయును.

(బి) అట్టి వ్యవసాయదారులు 1938 సం॥ వరకు సవరింపబడిన మద్రాసు ఎస్టేటుల్యాండుఆక్టు క్రింద భూస్వాములుగా వుండరాదు.

2. గవర్నమెంటు శిస్తు బకాయి వసూలు చేయుటకై గావింపబడిన అన్నిదావాలకు, సేసులకు "టక్కావీ" అప్పులకు సహకార పరపతి సంఘాల జాయింటు స్టాకుబ్యాంకుల, ఇంపీరియల్ బ్యాంకుల అప్పులకు 1937 వ, సంవత్సరం జూన్ 30 వ తేదీకి ముందున్న రెంటు, మక్తాలుగాయి లన్నింటికి యీబిల్లు వర్తింపవలెను.

3 జమీందార్లు 1928 సం॥ పిమ్మట విధించిన హెచ్చుపన్నులు 'మద్రాసు ఎస్టేటుల్యాండు ఆక్టు' సవరించువరకు వసూలుచేయకుండ ఆపు చేయవలెను.

4. మారటోరియం కాలములో అప్పులకు వడ్డీ యుండరాదు.

5 (ఎ) ఈఆక్టు కాంగ్రెసువారు మంత్రిపదవులు స్వీకరించిన 14 జూలై 1937 తేదీనుండియు వర్తింపవలయును.

(బి) 14—7—37 తేదీ తరువాత చేసిన దావాలు, డిక్రీలు, జప్తులు, వేలాలు రద్దుపరచవలెను.

కొరసాటి పట్టాభిరామయ్య,
ప్రధానకార్యదర్శి,
తూ॥ గో॥ జిల్లారైతుసంఘము.



డాంగ్రేగారి బాలామృతము సేవించిన బిడ్డలు యిటుల ఆరోగ్యవంతులగుదురు

## డాంగ్రేగారి బాలామృతము ఏమి చేయును?

డాంగ్రేగారి బాలామృతము.

(1) బిడ్డలకు మంచి ఆరోగ్యం, పుష్టి కలిగించడంలో దీనికి మించినదిలేదు.

డాంగ్రేగారి బాలామృతము.

(2) బిడ్డల బలహీనతను పోగొట్టును.

డాంగ్రేగారి బాలామృతము.

(3) బిడ్డల పండ్లను శుభ్రముగనుంచును.

ప్రొప్రయిటర్లు:
కె. టి. డాంగర్ అండ్ కంపెని,
బొంబాయి 4.

హిందూదేశ ఆర్థిక పునర్నిర్మాణమున ప్రథమ స్థానమును ప్రాముఖ్యస్థానమునుకూడ, వ్యవసాయమున కొసగవలసియున్నది. ఎందువల్ల? హిందూదేశమునందుగల జనసంఖ్యలో 100 కి 90 మంది వ్యవసాయముపై జీవించుచున్నారు. పరిశ్రమాభివృద్ధి వ్యవసాయాభివృద్ధికి తోడోడుగా మాత్రమే యుండగలదు. వ్యవసాయాభివృద్ధికి మరలక పరిశ్రమాభివృద్ధికి మాత్రమే, విశేషకృషి సల్పుట, శ్రేయస్కరము కానేరదు. వ్యవసాయాభివృద్ధివలన సర్వవిధ ఆహారవస్తు సముదాయము లభించుటయేగాక, పరిశ్రమలకు కలయు ముడిపదార్థములుకూడ సిద్ధించును. మూడువంతులమంది ప్రజలకు జీవనాధారముగనున్న వ్యవసాయవృత్తి భారతదేశమునం, దతిహీనావస్థ చేర్పడినది. "మనదేశమునందు దైన్యావస్థయందున్న జాతులనేకములు గలవు. పరిశ్రమలుకూడ దైన్యావస్థయందున్నవి. దైన్యావస్థయందున్న వాటిలో దురదృష్టకరమైన వ్యవసాయముకూడ నొకటి.

వ్యవసాయము సర్వతోముఖముగ నభివృద్ధి చెందినగాని, భారతీయార్థిక పునర్నిర్మాణమునకు పునాదులేర్పడవు. ఈసత్యమును, ఆర్థిక, శాస్త్రవేత్తలును, రాజకీయవాదులును-ప్రభుత్వోద్యోగులునుగూడ ఏకైకగ్రీవముగ నంగీకరించుట యందుకొకింత భేదాభిప్రాయము గలుగుచున్నది. (1) హిందూదేశమునందుగల సాగుబడిభూమి, పరిమితిని, వృద్ధిచేయుటకంటె నేడు సాగుబడియందున్న భూమిని ప్రశస్తముగ నవీనపద్ధతులపై సాగుబడిచేయించుటో, మెరుగైనలాభకరమని కొందరి విశ్వాసము.

బ్రిటిషు యిండియాలో సుమారు 670 మిలియనుల ఎకరముల భూమిసర్వే చేయబడియున్నది ఇందులో 280 మిలియనుల ఎకరముల భూమి మాత్రమే సేద్యముచేయబడుచున్నది. మిగతలో

# ఇండియా వ్యవసాయాభివృద్ధి:

—వి. జి. స్వామి.

1550 లక్షల ఎకరములు వ్యవసాయమునకనువుగా నుండియు, వ్యవసాయముచేయుటకు తగు సౌకర్యములులేక, బీడయున్నది. ఇట్లు వ్యవసాయమునకు పనికివచ్చు భూమినంతయు సేద్యమునకు తీసికొనివచ్చినచో భారత జాతీయాదాయము రు 1600 కోట్లవరకు హెచ్చింపవచ్చునని ఆర్థిక శాస్త్రవేత్తలమదింపు.

ఈవిధముగ, క్రొత్తభూములను సేద్యమునకు తీసికొనివచ్చియు వ్యవసాయమునకు సంబంధించిన ఆవుల యభివృద్ధియు, వ్యవసాయదారులకందుబాటులోనున్న చేపల అభివృద్ధియుగావించినచో సుమారు 800 లక్షలమంది ప్రజలు నూతనాభివృద్ధి వలన జీవింపగలరు. అందువల్లసాగుబడి భూమిని హెచ్చించుట విధిగానున్నది. యిప్పటికే మనదేశమున వ్యవసాయపు భూమిహెచ్చుగా గలదనియు, ఉన్నభూమిని సారవంత మొనరించి నవీనపద్ధతులపై వ్యవసాయమొనరించుట లాభమనియు ప్రథమకర్తవ్యమనియు, కొందరువాదించువాదము పరీక్షించవలసియేయున్నది. శ్రీ ఆత్మకూరు గోవిందాచార్యులవారి అంచనా ప్రకారం అన్నిదేశములకంటె హిందూదేశమునందే పల్లపుసాగుబడిభూమి హెచ్చుగానున్నదని తెలుసు—

| | వేలు |
|---|---|
| బ్రిటిషు ఇండియా | యు 31700 లు |
| అమెరికా సంయుక్తరాష్ట్రీలు | యు 20000 లు |
| జపాను | యు 7000000 లు |
| ఈజిప్టు | యు 6000 లు |
| మెక్సికో | యు 5700 లు |
| ఇటలీ | యు 4500 లు |
| స్పెయిను | యు 3800 లు |
| ఫ్రాన్సు, చిలీ: జావాలకు | తా 3000 లు |

యీపట్టికననుసరించి భారతదేశమునందిప్పటికే సాగుబడిభూమి అధికముగాగలదని తెలియుచున్నందున పరిమితిని హెచ్చింప నవసరములేదనుటకు నవకాశములేదు. అయితే నేడుసాగుబడియందున్నభూమిని సారవంతమొనరించియు, నవీనవ్యవసాయపరిశోధనముల సహాయమునను, నూతనయంత్రముల సహాయమునను, అధికోత్పత్తికి కృషిసల్పుట, నత్యవసరవిషయమే. మనదేశమునందున్న సగటుపంట, యితరదేశములతో పోల్చిచూచినచో, చాల తక్కువగానున్నది. వ్యవసాయమే నేడు భారతదేశమునకు జీవనాధారముగనున్నను, శాస్త్రపరిశోధనలతోకూడిన, వ్యవసాయమింకను విరివిగ ప్రారంభింపబడకుండుట శోచనీయము. హిందూదేశమునందు అన్నిదేశములకంటె, అన్ని పంటలుకూడ, సగటున తక్కువగా పండుచున్న వనుటనిశ్చయము ఇందులకు కారణములేమి? (1) భూమి బలహీనమైయుండవలెను. (2) భూమికి సరియైఎరువులు లభింపకుండాపోవచ్చును. (3) ఎరువులులభించినను, ఎరువుచేయుటకు తగియు స్థితిశక్తి రైతులకు లేకపోవచ్చును. (4) నీటివసతులులేక, అతివృష్టి అనావృష్టి దోషములకు పాల్పడుచుండవచ్చును. అంతియేగాని భూమి హీనస్థితియందుండుటయే తక్కువపంటకు కారణమను వాద మంగీకరించుటకు వీలులేదు. భూమిలోగల పంటతక్కువగల కారణముల, నిరూపణమందు, భిన్నాభిప్రాయమున్నను పంటతక్కువగ నున్నదనుట నిర్వివాదాంశము. హెచ్చుపంట పండునట్లుగా సర్వవిధముల కృషిసల్పుట అత్యవసరము. నూతనరాజ్యాంగమందైనను ప్రభుత్వము, విశేషశ్రద్ధవహించి, వ్యవసాయాభివృద్ధికొరకు కోటిని ధనము వెచ్చించుట అత్యవసరము. ఇంతవరకు, హిందూదేశప్రభుత్వముగాని, రాష్ట్రప్రభుత్వములుగాని, పలుమారంతగ వ్యవసాయాభివృద్ధికై ధనము వినియోగించుటలేదది నిశ్చయము. అన్నిటికంటె ముఖ్యముగ, వ్యవసాయాభివృద్ధికై ఎంతధనమైన, వినియోగింపవలెనను సిద్ధాంతమును ప్రభుత్వమువారంగీకరింపవలయును. ఈసిద్ధాంతమునంగీకరించి "వ్యవసాయాభివృద్ధియే దేశోద్ధరణకు మూలమంత్రము" అని నూతనరాజ్యాంగమందైనను భారతదేశఆర్థికమాతః సాధనమునకు పునాదులేర్పడగలవని రైతులాశించుచున్నారు—

## ఈశ్వర్స
## రత్న పురుష లేహ్యము.

శుక్లనష్టము, వీర్యము పలుచబడుట, నరముల బలహీనత, మలబద్ధము, స్వప్నస్ఖలనము, అజీర్ణము, నిస్సత్తువ, తగ్గించి దేహమునకు బలము కండపుష్టి, రక్తవృద్ధి, వీర్యవృద్ధి,నరములకు బలము ఆరోగ్యము వృద్ధిపొందించును.

20 రోజులకు సరిపడు 20 తులముల డబ్బా రు 1—0—0. కొట్లాగు ఉచితము.

ఈశ్వర ఫార్మసీ, పాలకొల్లు

## • దక్షిణాత్యులకు ఒక దివ్య సందర్శనము •

## లక్ష్మీవారి

## రాధాకృష్ణ —— శ్యామసుందర్

ఆంధ్రము. అరవము.

### కావలెను

శ్యామసుందర్ అరవం * నటీనటులు కావలెను. ఒడ్డూ, పొడుగూ, తీవి, విద్యగల ఉత్సాహవంతులు, కళోపాసకులు, ఫోటోలతో దరఖాస్తు లంపవచ్చును. నియమిత కేంద్ర స్థలాల్లో పరీక్షానంతరము ఎన్నుకోబడుదురు * రాధాకృష్ణ ఆంధ్ర.

కళాకోవిదుల సహాయము.
కార్యశూరులు కార్య నిర్వాహకులు.
వివరములు

## లక్ష్మీ సినిటోన్స్, లిమిటెడ్.

146 బ్రాడ్వే, మదరాసు.

ఆంధ్ర బ్రాంచి:
ఇన్నీసుపేట, రాజమండ్రి.

దక్షిణజిల్లాలలో బ్రాంచి
తిరునల్వేలి.

# జమీన్ రైతు

5-వ పేజీ కొరవ.

సరిహద్దు సమస్య విషయమై ... మద్రాసు గవర్నరుగారికి పెట్టిన రాయబారము లలో ప్రముఖపాత్రను వహించి పనిచేసిరి.

1933 మొదలు, జమీందారీ దుర్నయముల నెదిరించుచు, రైతాంగ ప్రబోధమునందే సంపూర్ణముగ నిమగ్నులైయున్నారు. ఆంధ్ర రాష్ట్రీ జమీందారీ రైతాంగపరిస్థితుల నివేదికా ప్రచురణమునందును, రైతురక్షణ యాత్రలసాగించుట యందును, రైతాంగవిద్యాలయ క్రమానుగత విస్తరణమునందును కళింగాంధ్ర ప్రదేశమున రైతు సంఘాల స్థాపించిబలపరచుటయందును వీరుచేసిన సేవ అపారము.

తిలతంపర ముఠాలో యెస్టేటువారికి రైతులకు సంఘర్షణకలిగి, అచ్చట రైతునాయకులపై డిక్రీలు, వారంట్లు పెట్టి యెస్టేటువారు భీభత్సమును కలిగించినప్పుడు రైతుల నుత్సాహముతో నిలిపి, హెచ్చరించుచు కృషిసల్పినారు. పెద్దఖిమిడియెస్టేటులో జప్తులకు ప్రజాభీభత్సమునకు రిజర్వుపోలీసులను దెచ్చి భయోత్పాతమును కలిగించినప్పుడు రైతులనునిలిపి సమశ్యను సఖ్యముగా పరిష్కరించునట్లు తోడ్పడినది నారాయణమూర్తిగారు ... కల్లికోట యెస్టేటుదుర్నయములను రిపోర్టుగా వ్రాసి ప్రకటించి, అచ్చట రాజావారి నిరంకుశత్వమునకు సవాల్ చేసిన విచారణ సంఘాధ్యక్షులు నారాయణమూర్తిగారే.

టెక్కలి తాలూకాలో క్షామపరిస్థితులేర్పడినప్పుడు, నివారణాందోళనము సంఘలందును, అధికారులతో సంప్రదింపులలోను, నారాయణమూర్తిగారు యితరమిత్రులతోసహా పడిన శ్రమ నిన్నమొన్నటి వృత్తాంతము.

1934 లో జరిగిన ఢిల్లీ యెసంబ్లీ యెన్నికలలో గిరి, రంగాగార్లు అభ్యర్థులుగా నిర్ణయింపబడుటకు వీరు చేసినకృషి ... కార్యదీక్ష ... గణనీయమైనది.

1935 వ సం॥ములో గుంటూరులో జరిగిన ఆంధ్రరాష్ట్రీయ రాజకీయబాధితుల సభకు అధ్యక్షులు. 1935 లో స్థాపించబడిన ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసు సామ్యవాదపార్టీకి ఉపాధ్యక్షులుగా కూడ నుండిరి.

ఇప్పుడు 1935 నుండి మద్రాసులో అర్థణా తెలుగు దినపత్రికాస్థాపనమునకై కృషి సల్పుచున్నారు. బరంపురంలో ఓరిస్సాలో చేర్చబడిన [illegible] అచ్చట [illegible].

ఎన్నో ఆర్థిక కష్టపరంపరలలోనున్నను తన తమ్ముడు మద్రాసు రాయపేట ఆసుపత్రిలో జీవన్మృత్యువులమధ్య నూగులాడుచుండినను చలించని కుశ్చలవిశ్వాసముతో యీతడు "వాహిని" పత్రికను నిర్వహించినవిధము, స్వయముగా వ్రాయించి ప్రకటించిన చిత్రములు, వాటివలన గత యెన్నికలలో రాష్ట్రమంతటా ప్రతిగామిజనవర్గమునందును కలిగిన బ్రహ్మాండమైన సంచలనమును వేరుగా వర్ణింపనవసరములేదు. వ్రాయను చదువనూ తెల్సిన ప్రతిఆంధ్రునకునూ, అనుభవైకవేద్యమే.

* * *

ఇట్టి నారాయణమూర్తిగారు అఖిలాంధ్ర పురుషులు కారా?

## మారటోరియ అవసరం

ఈతాలూకాలో అనేక గ్రామములలో షుమారు 10 పెద్దపెద్దసభలు 20 సామాన్యసభలుజరిపి అనేక తీర్మానాలు అందరికి పంపియుంటిమి:—

యెప్పుడుపట్టిన మారటోరియం ప్రవేశపెట్టలేదని షాహుకార్లు [illegible] అమలు జరుపు చున్నారని, యెస్టేటుపుద్యోగస్తులబాధ తీవ్రముగా యున్నదని మారటోరియంబిల్లు శాసనసభలో ప్రవేశపెట్టినది మొదలు డిక్రీలు అమర్లు విరివిగా చేయుచున్నారనియు యింతటనైనా మంత్రివర్గము వారు బిల్లు ప్రవేశపెట్టినది మొదలు చట్టమును అమలులో పెట్టవలసినదని అట్లు పెట్టకపోయిన నేమాత్రము రక్షణ కలుగ నేరదని ప్రతిగ్రామము లోను చెప్పుచున్నారు.

యీతాలూకా గ్రామాదులన్నియు మేము ప్రచారమును జరిపినాము. యే గ్రామాదులలో నైనప్పటికిన్ని మైక్యముగా జాస్తి ఆందోళన కలుగుచున్నది. అన్నిమీటింగులలోను మారటోరియం తీర్మానములు ఆమోదించినాము. ఏమాత్రమాటంకములేక యేకగ్రీవముగా ఆమోదించియున్నారు. ప్రస్తుతము ప్రభుత్వమువారిచే ప్రవేశపెట్టబడిన మారటోరియంబిల్లు రు 400 లు శిస్తులు చెల్లించు పట్టాదారులకే అన్వయించుచున్నదిగాని వ్యవసాయ కూలీలకుగాని కౌలుదార్లకుగాని కూలీలకుగాని స్వల్పవ్యాపారస్థులకుగాని అన్వయించునట్లుగా ప్రకటింపబడియుండలేదు. యీజమీందార్ల గ్రామాదులలో సామాన్యత రు 1 మొదలు రు 100 లు వరకు శిస్తుకట్టె ప్రతిరైతుకు అన్ని సంఘాలకు సామాన్యజనాలకు చాకలి మంగల కుమ్మరి మొదలైన పనివాండ్రకు అన్వయించే టట్లు తీరవలెనని ప్రతిగ్రామరైతులు కోరుచున్నారు.

కారణమేమనగా యిచ్చట [illegible] ఏర్పడి శిస్తులు కట్టడికిస్తు పెద్దవారిశిస్తులు అధికముగాయున్నందునను, భరింపరానివై యున్నందునను, రైతులకు పోషణ జరుపుటకే సకాలవర్షములులేక పంటలు లేనప్పుడు యున్నా [illegible] పీడింపబడు రైతులకు సామాన్యజనాలకును యీఆస్తి వర్తించునట్లుగా సవరించినచో యీమాత్రము రైతురక్షణ కలుగదని విశ్వసిస్తున్నాము.

కాంగ్రెసు మంత్రివర్గమువారు యింకటనైనా త్వరలోచట్టము అమలులో పెట్టవలసినదిగా కోరుచున్నాము.

పంచాగ్నుల వెంకటేశ్వరశర్మ.
చిలమకూరి వెంకటసుబ్బరావు.
పింగళి వెంకటసుబ్బయ్య.
గంగవరపు కోదండరామయ్య.

---

ఇప్పుడు విజయనగరం రాజావారి అకాల నిర్యాణమువల్ల మద్రాసు అసెంబ్లీలో యేర్పడిన ఖాళీస్థానమును వీరికొసంగి, వీరి సేవా దీక్షకు ప్రతిఫల మొసగిన అవకాశమిచ్చుట, ఆంధ్ర రాష్ట్ర, ధర్మబద్ధగల ప్రతికాంగ్రెసు భక్తుని కర్తవ్యము కాదా?

పాఠకమహాశయులారా!
యోచించండి!!

## ఆంధ్రదేశ గ్రామోద్యోగుల స్థాయిసంఘ సమావేశం

పై సమావేశము 31-10-37 తేది నెల్లూరులో జరిగింది.

బళ్లారి, అనంతపురం, గుంటూరు, కడప, పశ్చిమగోదావరి, చిత్తూరు, నెల్లూరుజిల్లాల ప్రతినిధులు వచ్చిరి.

ఈ సంఘమునకు గొట్టిగుండాల బాలకృష్ణారెడ్డిగారిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనిరి.

### తీర్మానములు.

(1) వంశహక్కులగూర్చి అభిప్రాయం నివేదించుటకు ప్రభుత్వంవారివద్దనుండి రాబడిన జి. 3 45/37-1 ఉత్తర్వును రికార్డు చేయడమైనది.

(2) ఈ రాజధానిలో వంశపారంపర్య హక్కులున్నచోట్ల స్థిరపరచవలెననీ, లేనిచోట్ల పొడిగించి స్థిరముచేయుమనీ తీర్మానించిరి.

(3) అసిస్టాంటు కరణాలకు, మునసబులకు, మణియగార్లకు, మజరాల (శివారుల) మునసబులకు, వంశహక్కులు స్థిరముచేయమని ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

(4) వంశహక్కులగూర్చి యల్లప్పగారు తయారుచేసిన చిత్తుమెమోరియలును రికార్డుచేయడమైనది.

(5) ఈసంఘ నియమావళిని తయారుచేయుటకు చిదానందం సత్యనారాయణ, గొట్టిగుండాల బాలకృష్ణారెడ్డిగార్లను ఉపసంఘంగా నియమించడమైంది.

(6) వంశహక్కుల విషయమై ఈక్రిందివారిని ప్రభుత్వంవద్దకు రాయబారం పంప తీర్మానించడమైనది.

### సభ్యులు.

(1) డాక్టరు పట్టాభిసీతారామయ్య ప్రెసిడెంటు.
(2) గొట్టిగుండాల బాలకృష్ణారెడ్డి, (వైస్ ప్రెసిడెంటు)
(3) వి. చిదానందం (కార్యదర్శి)
(4) పెంట్రాజు వెంకట్రమణయ్య (నెల్లూరు)
(5) భూపతిరాజు రాజంరాజు (ప. గోదావరి)
(6) యం. నాగేశ్వరరావు (బళ్లారి)
(7) కె. కృష్ణారావు (అనంతపురం) గార్లు.

(7) అవసరమహాసభ డిసెంబరులో జరుపుటకు కార్యదర్శిగారికి అధికారమివ్వడమైనది.

నెల్లూరు 31—10—37 } (సం) గొ. బాలకృష్ణారెడ్డి

## రే. లక్ష్మీనర్సారెడ్డిగారి స్మారకసభ.

"నవ్వు నెల్లూరికి మెరిసిన్న పురసౌధ మనదికే [illegible] అరయవలయు"

అన్న శాస్త్రులవారి మాటమీద పుష్పమందిరం దర్శింపవచ్చువారో యన్నట్లు పెద్దలంతా గత 30 తేది దివంగత రేబాల లక్ష్మీనర్సారెడ్డిగారి స్మరణోత్సవానికి సమావేశమయ్యారు నెల్లూరు టౌను హాలులో.

"రసికసంకరణలాలసరీతి కరిగిపో యెడి మధురాంధ్ర సాహిత్యకాంతి"

కోవూరు [illegible] పట్టమంచి రామలింగారెడ్డిగారు సభాధ్యక్షత వహించారు. [illegible] కొందరు రెడ్డిగారి యశోమూర్తిని ఆరాధించారు. ఆంధ్రుల చరిత్ర బ్రహ్మ చిలుకూరి వీరభద్రరావుగారు రెడ్డి చరిత్రను ద్వితీయవిఘ్నం లేకుండా గానం చేశారు.

సభ నిర్విఘ్నంగానేగాదు, విజయవంతంగా కూడా జరిగింది.

—ఒక విలేఖరి.

## నెల్లూరు అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

అసలు 1934 సం॥ నె 16 రు

1. మన్నెమాల వెంకటస్వామి రెడ్డి ఘనతివార్సుల కుమారులు
2. ఆ శీతారామిరెడ్డి (3) ఆ దశరథ రామిరెడ్డి

} వాదులు పిటిషనర్లు

యెదిరికి లు.

1. సైద్ ఉన్నిసా బేగంసాహెబా
2. అబ్బాస్ హుసేనీ ఫ్యూరక్ మీర్జా మొగల్ జాన్ సాహెబు

} రెస్పాండెంట్లు ప్రతివాదులు

నోటీసు

సదరు నెంబరున మీమీదపొందబడిన తే 8—2—35 దిగల అడుమానపుడిక్రీ మరత్తు ప్రకారం మీరు డిక్రీదారికి చెల్లించవలసిన ఫైనల్ డిక్రీచేయించమని సదరు నెంబరు I. A. No. 1032 of 1936 యున్నూ,

సదరు ప్రిలిమినరిడిక్రీకి దరిమిలా సదరు వాది చనిపోయినందున అతనికి 2, పిటిషనర్లు కుమారులమనిన్ని వారసులమనిన్ని తమను 2, 3 వాదులుగా చేర్చుకొని తమపేర సదరు ఫైనల్ డిక్రీ యిప్పించమని I. A. No 1033/37 న్నూ సదరు కోర్టులో సదరు రెండుపిటిషనులు దాఖలుచేసి కొనియున్నారు. సదరు రెండుపిటిషనులు మీ ఆక్షేపణల నిమిత్తం తే 12—11—37 దికి వాయిదా వేయబడియున్నవి. వాయిదారోజున వుదయం 10 ఘంటలకు మీరు సదరు కోర్టులో హాజరై పిటిషనర్లు కోరినప్రకారము ఉత్తర్వు లిచ్చుటలో మీకు ఆక్షేపణలున్నయెడల మీరు ఖుద్దుగాని ప్లీడరుగారిద్వారాగాని హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల వాయిదారోజు సదరు పిటిషనులు మీపరోక్షమందు తీర్మానింపబడును.

వావిలకొలను కృష్ణస్వామిరావు,
పిటిషనర్ల అడ్వొకేటు, నెల్లూరు.

Printer, Pub[illegible] —N. V. Rama N[illegible]du Z[illegible] Ryot Press, 92 Dandavari St, Nellore.